06 . 09. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శనివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 99 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## దేశంలో ఇల్లు లేని వారెవ్వరూ ఉండవద్దనే ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదవాడి సొంతిల్లు కలలు సహకారం చేస్తుంది

- ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 05:**
దేశంలో ఇల్లు లేని వారెవ్వరూ ఉండవద్దనే ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదవాడి సొంతిల్లు కలలు సహకారం చేస్తుందని. ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు ఆదిలాబాద్

## ఖైరతాబాద్ గణపతికి రేవంత్ ప్రత్యేక పూజలు

- 71 ఏళ్లుగా ఉత్సవాల నిర్వహణపై అభినందనలు



# తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి

- ఎన్నో సంస్కరణలు తీసుకుని రావాలి
- ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ పడాలి
- కేజ్రీవాల్ సంస్కరణ వల్లనే మూడోమారు సిఎం అయ్యారు
- తానాఉఃఉ అలాగే కావాలని కోరుకుంటున్నా
- గత పాలకులు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారు
- గురుపూజోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్





**హైదరాబాద్, సెప్టెంబర్5 ( వెలుతురు):**
తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని,రావాల్సిన అసవరం ఉందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందని అన్నారు. విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన



## ట్రాక్టర్ నడిపిన కేంద్ర మంత్రి బండి సంజయ్

- మహాశక్తి ఆలయంలో గణేశ్ ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి సంజయ్
- కరీంనగర్ లో ప్రారంభమైన గణేశ్ నిమజ్జనం




## నేటి నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

- ట్యాంక్ బండ్ పరిసరాల్లో భారీగా బందోబస్తు
- విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు
- ఉదయం ఆరు నుంచి నిమజ్జనం ప్రారంభం
- ప్రధాన రూట్లలో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగింపు
- చివరి రోజు ఖైరతాబాద్‌కు పోటెత్తిన జనం



## ధరణి బాగోతాలు బయటకు రాకుడదనే దుర్మార్గం

- విఎవో, విఆర్‌వోల రద్దు వెనక అతిపెద్ద కుట్ర
- భూభారతితో ధరణి దుర్మార్గాలకు పాతరేశాం
- జీపీవోలకు నియామక పత్రాలు అందించిన సిఎం రేవంత్ రెడ్డి



## ప్రభుత్వానికి మచ్చ రాకుండా పనిచేయండి

- రాష్ట్ర ప్రజలకు విశేష సేవలందించండి
- జీపీవోల నియామక వేదికలో ప్రతిజ్ఞ చేయించిన పొంగులేటి
- ఎన్నికల్లో చెప్పాం- గ్రామ సుపరిపాలనను తెచ్చాం

హైదరాబాద్ హైటెక్స్ లో గ్రామ పాలనా అధికారులకు (జీపీవోలు) నియామక పత్రాలను అందజేసే కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 05:**
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన వెంటనే గ్రామ సుపరిపాలనపై



దృష్టి సారించి గ్రామాధికారుల నియామకానికి శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ హైటెక్స్‌లో శుక్రవారం నాడు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జీపీవోల నియామక పత్రాల అందజేత

## జిఎస్టీ పరిధిలోకి పెట్రోల్,డీజిల్‌లను తీసుకు రాలేం

- ఏకరూప పన్ను విధానం మనదేశంలో అసాధ్యం
- కేంద్ర అర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్5( వెలుతురు):**
మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితమైనదని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను విధానాన్ని తీసుకురావడం అసాధ్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

## నిరసన తెలపడం ప్రజాస్వామ్య హక్కు

- రైతులు నిరసన తెలిపితే వేధింపులా
- మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



## బిఆర్ఎస్ పార్టీకి కెసిఆరే సుప్రీం

- ఏడాదిన్నరగా తిరోగమన దిశలో పాలన
- కాళేశ్వరంపై విమర్శలతో గోదావరి జలాలు వృథా
- దెబ్బతిన్నరాష్ట్రప్రయోజనాలు, రైతు ప్రయోజనాలు
- పనిపై దృష్టి పెట్టకుండా గూగుల్‌పై దృష్టి సారిస్తే ఎలా
- లండన్ బిఆర్ఎస్ సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, సెప్టెంబర్5 (వెలుతురు):**
బిఆర్ఎస్ పార్టీకి కెసిఆరే సుప్రీం అని బిఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రశంసించారు. లండన్ లో బిఆర్ఎస్ కార్యకర్తల

## టీచర్ల ప్రభావం ఎప్పటికీ మరవలేం



- ఇంటర్ నుంచే పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలి
- హాస్యకతతో సమన్వయం చేసుకుంటూ సాగాలి
- జాతీయ విద్యా సంస్థల్లో సీట్లు సంపాదించేలా తర్ఫీదు
- మన కటుఉంబ వ్యవస్థను కాపాడుకోవాలి
- ఐఐటి రామయ్య శిక్షణ తీరు అమోఘం
- ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబర్5( వెలుతురు):**
టీచర్లను జీవితంలో ఎప్పుడూ మరిచిపోలేమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విజయవాడలో ఏర్పాటు- చేసిన గురుపూజోత్సవంలో ఆయన పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో ఉన్న కుటుంబ విలువలు ప్రపంచంలో ఎక్కడా లేవు. భార్యాభర్తలు పరస్పరం గౌరవించుకోవడం.. పిల్లల కోసం కష్టపడటం ఎక్కడా లేవు. ఈ విలువలు కాపాడుకుంటే చాలు..మన పిల్లలు ఏదైనా సాధిస్తారని అన్నారు. అలాగే పిల్లల్లో స్ఫూర్తిని కలిగించేది, మనలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి బయటకు తీసేది గురువులే. భక్తవత్సలం అనే ఉపాధ్యాయుడు నా జీవితంలో స్ఫూర్తి నింపారు. నేను నిత్య విద్యార్థిని.. ప్రతి రోజు ఏదో ఒకటి నేర్చుకుంటానని అన్నారు. ఐఐటీ-

## ప్రధాని మోడీతో లోకేశ్ భేటీ

- ఎపి ప్రాజెక్టులపై మరోమారు చర్చ
- పెట్టుబడుల ఆకర్షణకు సహకరించాలని వినతి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్5( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ ప్రధానమంత్రి నరేంద్రమోదీతో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. 45 నిమిషాలపాటు ఈ భేటీ- కొనసాగింది. ఈ సందర్భంగా యోగాంధ్ర టేబుల్ బుక్‌ను ఆవిష్కరించారు ప్రధానమంత్రి మోదీ. ఏపీకి కేంద్ర ప్రభుత్వ సాయం, పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర పథకాల అమలు, తాజా రాజకీయ పరిస్థితులపై ప్రధానితో చర్చించారు లోకేష్. జీఎస్టీ స్లాబ్‌ల హేతుబద్ధీకరణ,



## ఛత్తీస్‌ఘడ్‌లో మరో ఎన్‌కౌంటర్

- నలుగురు మావోల దుర్మరణం



**ఛత్తీస్‌గఢ్,సెప్టెంబర్5( వెలుతురు):**
నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయి మృతి చెందారు. కాగా, ఈ ఘటన

## 18నుంచి ఎపి అసెంబ్లీ సమావేశాలు

### గవర్నర్ నోటిఫికేషన్ విడుదల

**అమరావతి,సెప్టెంబర్5( వెలుతురు):**
ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈమేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 18న ఉదయం 9 గంటలకు శాసనసభ ప్రారంభం కానుండగా అదే రోజు ఉదయం 10 గంటలకు శాసనమండలి ప్రారంభం కానుంది. సమావేశాలు ఎన్ని



(మొదటి పేజీ తరువాయి..)

## ఖైరతాబాద్ గణపతికి రేవంత్ ప్రత్యేక పూజలు

**హైదరాబాద్,సెప్టెంబర్5( వెలుతురు):**
ఖైరతాబాద్ మహాగణపతిని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారికి సీఎం ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 71ఏళ్ల క్రితం గణేశ్ ఉత్సవ సమితి ఒకే ఒక్క అడుగు గణేశుడిని ప్రతిష్ఠించుకుని ఉత్సవాలను ప్రారంభించింది. దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు ఖైరతాబాద్ ప్రసిద్ధి చెందింది. ఒక్కసారి నిర్వహణే కష్టమైన ఈరోజుల్లో ఎన్ని ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టు-కుంటూ ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి ఉత్సవాలను కొనసాగిస్తోంది. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా, ఇప్పుడు సీఎంగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించింది. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ఎక్కడా సమస్యలు లేకుండా ఉత్సవాలను పూర్తిచేసుకున్నాం. ఉత్సవాలను విజయవంతంగా ముగించిన గణేశ్ ఉత్సవ సమితి సభ్యులను అభినందిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉత్సవ సమితికి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఖైరతాబాద్ మహా గణపతి శనివారం గంగమ్మ ఒడికి చేరనున్నాడు. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఖైరతాబాద్ వినాయకుడ్ని దర్శించుకున్నారు. బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. ఎన్ని కష్టాలు వచ్చినా.. నష్టాలు వచ్చినా అన్నింటిని భరించుకుంటూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఉత్సవాలను నిర్వహించినందుకు ఉత్సవ కమిటీ-లోని ప్రతీ ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. దేశంలో ఎక్కడా లేని విధంగా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను నిర్వహించుకున్నాం. మహా గణపతి నిమజ్జనానికి ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు- పూర్తి చేశాము. మత సామరస్యానికి హైదరాబాద్ నగరం గొప్ప ఉదాహరణ. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు తెలంగాణకి మంచి పేరు తెచ్చి పెట్టాయని అన్నారు.

## దేశంలో ఇల్లు లేని వారెవ్వరూ ఉండవద్దనే ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదవాడి సొంతిల్లు కలలు సహకారం చేస్తుంది



జడ్పీ సమావేశ మందిరంలో శుక్రవారం ప్రధానమంత్రి జన్ మన్ యోజన కింద ఇళ్ల మంజూరైన లబ్ధిదారులకు పార్లమెంట్ సభ్యులు నగేష్, కలెక్టర్ రాజర్షి షా, తో కలిసి మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆదిలాబాద్ నియోజకవర్గానికి చెందిన PVTG లబ్ధిదారులకు మొత్తం 359 ఇళ్ల మంజూరు ఉత్తర్వులు జారీ చేయబడ్డాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా గిరిజనుల జీవిత స్థాయిని మెరుగుపర్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జన్ మన్ యోజన కింద ఈ ఇళ్ల మంజూరుతో పలు కుటుంబాలు నివాస సమస్య నుండి ఉపశమనం పొందనున్నాయని తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో సగభాగం కేంద్ర ప్రభుత్వం సగభాగం రాష్ట్ర ప్రభుత్వం నిధులు భరించి పేదలకు ఇంటి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డీ, గ్రంథాలయ చైర్మెన్ మల్లెపూల నరసయ్య పలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ట్రాక్టర్ నడిపిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 05:**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ట్రాక్టర్ నడిపారు. కరీంనగర్ లో శుక్రవారం రోజున గణేశ్ నిమజ్జన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో మహాశక్తి అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో బండి సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి బండి సంజయ్ స్వయంగా గణేశ్ విగ్రహాన్ని ట్రాక్టర్ లో ప్రతిష్టించారు. ఆ వెంటనే బండి సంజయ్ ట్రాక్టర్ ఎక్కి కొద్ది దూరం డ్రైవింగ్ చేశారు. మరోవైపు కరీంనగర్ లో ఘనంగా గణేశ్ నిమజ్జన కార్యక్రమం ప్రారంభమైంది. అందులో భాగంగా ఈరోజు సాయంత్రం బండి సంజయ్ టవర్ సర్కిల్ వద్దకు రానున్నారు. రాత్రి పొద్దుపోయే వరకు నిమజ్జనోత్సవ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

## జిఎస్టీ పరిధిలోకి పెట్రోల్,డీజిల్‌లను తీసుకు రాలేం

అభిప్రాయపడ్డారు. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) స్వరూపంలో కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణలపై ఆమె మాట్లాడారు.తమ ప్రభుత్వానికి పౌరుల అవసరాలే ప్రథమ ప్రాధాన్యమని, ఆ తర్వాతే ఆదాయం గురించి ఆలోచిస్తామని పేర్కొన్నారు. టారిఫ్‌ల వల్ల ఎగుమతిదారులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారంపైనా కేంద్రం దృష్టిపెట్టినట్లు- తెలిపారు. ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనేదీ లేదని మరోసారి స్పష్టం చేశారు. సామాన్యులపై పన్ను భారం తగ్గించేందుకే జీఎస్టీ విధానంలో ఈ సవరణలు చేసినట్లు తెలిపారు. జాతీయ మీడియా సంస్థ 'ఇండియాటు-డే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మల ఈ వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్- వన్ ట్యాక్స్ మంచి ఆలోచనే కానీ.. ఆచరణలో అది సాధ్యం కాదు. అభివృద్ధిలో వైవిధ్యాలు ఉన్నప్పుడు ఏకరూప జీఎస్టీ రేటును అమలు చేయడం అన్యాయమవుతుంది. మెర్సిడెస్ బెంజ్ కారు, హవాయి చెప్పులకు ఒకే పన్ను రేటు- విధించగలమా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితంగా ఉంది. అభివృద్ధి చెందిన రంగాలు అధిక పన్నులను కట్టగలుగుతాయి. అభివృద్ధి చెందని రంగాలకు అది భారమవుతుంది. ఒకవేళ భారత్ అన్ని రంగాల్లో సంపూర్ణంగా అభివృద్ధి చెందితే అప్పుడు ఒకే పన్ను విధానం సాధ్యమవుతుందని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ సందర్భంగా విపక్ష కాంగ్రెస్ పార్టీపై ఆర్థిక మంత్రి విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు జీఎస్టీని గబ్బర్ సింగ్ ట్యాక్స్ అంటూ ఎగతాళి చేసిన వారే.. ఇప్పుడు పన్ను సంస్కరణలు చేయగానే క్రెడిట్ తీసుకునేందుకు ఆరాటపడుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 91శాతం వరకు ఆదాయపు పన్ను విధించిన రోజులు ఉన్నాయని దుయ్యబట్టారు. జీఎస్టీలో సంస్కరణ వల్ల రాష్ట్రాలతో పాటు- కేంద్రానికి కూడా ఆదాయంలో కొంత కోత ఉంటుందని నిర్మలాసీతారామన్ తెలిపారు.

## ప్రభుత్వానికి మచ్చ రాకుండా పనిచేయండి

కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 2020 ఆర్వోఆర్ చట్టం, ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ సమాజం తీవ్రంగా నష్టపోయిందన్నారు. అందువల్లే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ధరణిని బంగాళాఖాతంలో కలిపేసి భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని, దీని రూపకల్పన సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సుమారు 36-37 గంటలకు పైగా పలుమార్లు విసిగించి ఆయన సలహాలతో మరీ అద్భుతంగా తీసుకువచ్చామని వివరించారు. భూభారతిని తొలుత 4 మండలాల్లోని 4 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా తీసుకువచ్చామని తర్వాత 32 మండలాల్లోనూ, జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అందించామని వివరించారు. ఎవరి నుంచి ఒక్క రూపాయికూడా తీసుకోకుండా 8.65 లక్షల దరఖాస్తులు తీసుకున్నామని తెలిపారు గత ప్రభుత్వంలో సాదాబైనామాలపై సుమారు 9.26 లక్షల దరఖాస్తులకు మోక్షం కలగలేదని, పైగా కోర్టులలో కేసులు నమోదయ్యాయని తెలిపారు. తాజా నిర్వహించిన సదస్సులలో సుమారు 8.65 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇందిరమ్మ ప్రభుత్వం తరపున మరింత గట్టిగా కృషి చేసి వారం రోజుల క్రితం కోర్టులో సాదాబైనామాలపై స్టేను తొలగించేలా ప్రయత్నించి సఫల మయ్యామని తెలిపారు. గతంలో వచ్చిన దరఖాస్తులు, ప్రస్తుత తాజా దరఖాస్తులన్నింటినీ సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో 6860 క్లస్టర్‌లను ఏర్పాటు చేసి 10,954 రెవెన్యూ గ్రామాలలో గ్రామపరిపాలనాధికారుల నియామకం చేపడుతున్నామని వివరించారు. సర్వేయర్ల నియామకం ద్వారా భూ సమస్యలకు చెక్ పెడతామన్నారు. 318 మంది సర్వేయర్లుకు అదనంగా 800 మందిని నియమించడమేగాక 7000 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను వచ్చే ఉగాదిలోగా భర్తీ చేస్తామని ప్రకటించారుఅంతేగాక సుమారు 3 దశాబ్దాలుగా వివిధ ప్రాజెక్ట్ లకు జరిగిన భూ సేకరణలో ఇంకా రైతుల పేర్లు పానీలో ఉండిపోయాయని ఈ సమస్యను కూడా పరిష్కరిస్తామన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీనాటికి అన్ని గ్రామాల వారీగా జమాబందీ మేరకు అప్పటి వరకు జరిగిన క్రయవిక్రయాలను హక్కులను వివరించేలా ప్రకటన జారీ చేస్తామన్నారు. దీని హార్డ్‌కాపీలు ప్రతి రెవెన్యూ గ్రామంలో అందుబాటులో ఉంచుతామన్నారు. ఇకపై ప్రభుత్వానికి మాట, మచ్చ రాకుండా పనిచేయాల్సిన బాధ్యత రెవెన్యూ కుటుంబ సభ్యులదేనని చెబుతూ ఉన్నత సేవలు అందిస్తామంటూ మంత్రి ప్రత్యేకంగా ప్రతిజ్ఞ చేయించారు. నాతోపాటు మీరు , మీతోపాటు నేను ప్రజలకు మరిన్ని మంచి సేవలు అందిద్దామన్నారు.

# తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి

ఉస్మానియా యూనివర్సిటీ- మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళావేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ- పడాలని సీఎం అన్నారు. తెలంగాణకు ఎడ్యుకేషన్ పాలసీ కావాలని స్పష్టం చేశారు. ఆ పాలసీ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని సూచించారు. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ మూడో సారి సీఎం కావడానికి కారణం విద్యా రంగంలో ఆయన తెచ్చిన మార్పులే అని గుర్తు చేశారు. తాను కూడా అలా కావాలని అనుకుంటున్నట్లు- సీఎం చెప్పారు. తనకు కూడా రెండో సారి, మూడో సారి సీఎం కావాలని ఉంటుంది అన్నారు. తాను ఫార్మ్ హౌస్‌లో పడుకుని మిమ్మల్ని పని చేయమని చెప్పానని, డీజిల్ మెకానిక్ నేర్చుకుంటే ఉపయోగం ఏంటని, బెంజ్ కార్ల కాలంలో అని సీఎం ప్రశ్నించారు. అంబాసడర్ కారు కావాలంటే ఫార్మ్ హౌస్‌కు వెళ్ళాలని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో మార్పులు తీసుకురావాలని యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు- చేశామన్నారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ బారిన పడుతున్నారు. డ్రగ్స్ మహమ్మారి తాలూకా స్థాయికి చేరిందని అన్నారు. దీనిని అరికట్టడానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు- చేశామని చెప్పారు. అందరం కలసి అద్భుతమైన తెలంగాణను నిర్మిద్దామని పిలుపునిచ్చారు. కేజీ టు- పీజీ అంటే గతంలో ఉన్న ప్రభుత్వానికి మీరు సంపూర్ణ మద్దతు అందించారు. కేజీ 2 పీజీ ఉచిత నిర్బంధ విద్య అందిందా అని సీఎం ప్రశ్నించారు. మారుమూల ప్రాంతాల్లో స్కూల్స్ మూత పడ్డాయో లేదో ఆలోచించాలని అన్నారు. తెలంగాణ నినాదాన్ని, ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లింది టీచర్‌లని గుర్తు చేశారు. తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన టీచర్‌లు గత పదేళ్లలో ఎన్ని సమస్యలను పరిష్కరించుకున్నారని సీఎం ప్రశ్నించారు. గత పాలకులకు ఉపాధ్యాయుల సమస్యలను ప్రరిష్కరించాలనే ఆలోచన రాలేదు... తమ ప్రభుత్వం వచ్చాకే వారి సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. ప్రజా ప్రతినిధుల ప్రైవేట్ వర్సిటీ-లు పెట్టు-కొని వ్యాపారం చేశారని, ప్రభుత్వ వర్సిటీల్లో గత ప్రభుత్వం నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. ఓయూ మూత పడే పరిస్థితికి వచ్చిందని అన్నారు. గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి.. అక్కడి విద్యా విధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తాం. దిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీ-చర్లు బాగా పని చేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటు-న్నా. మీతోపాటే నేనూ కష్టపడతా. నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటా.. మళ్లీ సీఎంను చేయండి అని అనట్లేదు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా. ఐటీఐలు అప్‌డేట్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చాం. ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే నాకే మతిపోయింది. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్.. ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదు. దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటీకి చెందిన వారే 16 స్వర్ణపతకాలు సాధించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండి. వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుంది. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీ అయ్యారని రేవంత్ తెలిపారు. చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు తమ సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకున్నారు? నేనూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చాను. గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా..? అందులో సీఎం పాల్గొన్నారా? తెలంగాణ పునర్నిర్మాణంలో టీ-చర్ల సహకారం కావాలి. పిల్లలు ఎక్కువ సమయం టీచర్ల వద్దే ఉంటారు. పిల్లలతో కలిసే టీచర్ల మధ్యాహ్న భోజనం చేయాలి. వర్సిటీలకు వీసీలను నియమించడానికి గత ప్రభుత్వానికి తీరిక లేదు. ప్రస్తుతం ప్రభుత్వం, టీ-చర్ల చొరవతో కొత్తగా 3 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ప్రైవేట్ స్కూళ్ల టీ-చర్ల కంటే.. ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ. వివాదాస్పదమైన విద్యాశాఖ తీసుకోవద్దని నాకు కొందరు సూచించారు. అయినా వినకుండా ఈ శాఖను నా వద్దే ఉంచుకున్నా అని రేవంత్‌రెడ్డి అన్నారు. చాలా మంది ముఖ్యమంత్రులు ఫైనాన్స్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలను తమ దగ్గర పెట్టు-కుంటారు. కానీ తాను విద్యాశాఖను తన దగ్గర పెట్టు-కున్నట్లు- తెలిపారు. అత్యంత వివాదాస్పద శాఖ విద్యా శాఖ.. అది తనకు వద్దని పలువురు చెప్పారు... కానీ వివాదాస్పదం సంగతి చూద్దామనే తన దగ్గర పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమైన శాఖ అని.. అందుకే దానిని తాను పర్యవేక్షిస్తున్నట్లు- చెప్పారు. కొంత మంది అవగాహన రాహిత్యంతో ఈ శాఖకు మంత్రిని పెట్టమని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. విమర్శలకు ఒకటే మాట చెప్తున్నా... ఈ శాఖలో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే దీనిని తన దగ్గర పెట్టుకున్నట్లు- స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో గురుపూజోత్సవం జరిగిందా.. ఆ కార్యక్రమానికి అప్పటి ముఖ్యమంత్రి వచ్చారా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మీ లాంటి టీ-చర్‌లు చెప్పిన చదువు నేర్చుకునే ఈ స్థాయికి వచ్చానని ఆయన అన్నారు. ఉపాధ్యాయులను చిన్నచూపు చూసే ఆలోచన ప్రజాప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ఎక్కువగా ఉన్న, తక్కువగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారని, దీనికి కారణం అయితే తాను కావాలి లేదంటే ఉపాధ్యాయులు అయ్యి ఉండాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌లో కన్నా ప్రభుత్వ స్కూల్ టీ-చర్‌లు అధికంగా చదువుకున్నవారు.. ఇకపై సర్కార్ స్కూల్స్‌లో పిల్లల నమోదు సంఖ్య పెరగాలని అన్నారు. స్కూల్స్‌లో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అందుకే ప్రతి ఏడాది రూ.130 కోట్ల సీఎస్ఆర్ నిధులు పాఠశాలలో క్లీనింగ్‌కు కేటాయించినట్లు- పేర్కొన్నారు. ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురవడం తనకు బాధ కలిగిందని సీఎం అన్నారు. ఇకపై ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని.. అప్పుడప్పుడు తాను కూడా వచ్చి మీతో, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తానని సీఎం అన్నారు.

## నేటి నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

**హైదరాబాద్,సెప్టెంబర్5( వెలుతురు):**
వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టారు. ట్యాం బండ్ పరిసరాల్లో క్రేన్లు సిద్ధంగా ఉన్నాయి. పోలీసులు బందోబస్తు కోసం రంగంలోకి దిగారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 10 గంటల వరకు హైదరాబాద్‌లో నిమజ్జన కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. నగరవాసులు.. పోలీసులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. నిమజ్జనం కోసం 10 బేబీ పాండ్లు, 8 పోర్టబుల్ వాటర్ ట్యాంక్‌లు, 8 ఎక్స్కవేషన్ పాండ్లను ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. నిమజ్జనం సమయం లో కరెంట్ పోకుండా, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. 10 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్న విగ్రహాల వెంట ఒక విద్యుత్ శాఖ అధికారి ఉండనున్నారు. వినాయక నిమజ్జనం పోలీసులకు ఛాలెంజింగ్ అని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ అన్నారు. నిమజ్జనం ఏర్పాట్లపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ చాలా కీలకమని, అందుకే నెల ముందు నుంచే ఏర్పాట్లు- చేసినట్టు చెప్పారు. ఆర్అండ్‌బీ, సమాచారశాఖ, జీహెచ్ఎంసీ, ఆర్టీసీ, రవాణా, విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. శనివారం ఉదయం 6గంటలకు ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం ప్రారంభమై.. మధ్యాహ్నం 2గంటలకు పూర్తయ్యే అవకాశముంది. నిమజ్జన కార్యక్రమంలో సుమారు 10లక్షల మంది పాల్గొంటారని అంచనా. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు- చేశాం. 3,200 మంది ట్రాఫిక్ పోలీసులు రెండు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. నిమజ్జనంలో పాల్గొనే భక్తులు ప్రజారవాణాను ఎక్కువగా ఉపయోగించు కోవాలని సీపీ తెలిపారు. గణేష్ నిమజ్జనాల కోసం నెల రోజుల ముందునుంచే రూట్ సర్వే చేసి ఆయా విభాగాలకు అవసరమైన సూచనలు ముందుగానే చేశామని తెలిపారు. విగ్రహాలు అమ్మే దూల్ పేట్ లాంటి ప్రాంతాల్లో కూడా ప్రణాళికా బద్ధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు- చెప్పారు. ఈ సారి వినాయక నిమజ్జనాలకు పది వేల పైగా టస్కర్ వాహనాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పది లక్షల మంది భక్తులు నిమజ్జనంలో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. శనివార ఉదయం ఆరు గంటలకు బడా గణేష్ శోభాయాత్ర స్టార్ట్ అవుతుందని తెలిపారు. నాలుగో నెంబర్ క్రేన్ వద్ద 12 గంటల వరకు నిమజ్జనం పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. బడా గణేష్ నిమజ్జనం చూడటానికి వచ్చేవారు వ్యక్తిగత వాహనాలు కాకుండా ప్రజా రవాణా వినియోగించాలని కోరారు. నిమజ్జనానికి వచ్చే వాహనాల కోసం ఎన్టీఆర్ స్టేడియం, కట్టమైసమ్మ దేవాలయం, పబ్లిక్ గార్డెన్స్, బుద్ధభవన్ వెనుక, ఆదర్శనగర్, బీఆర్కే భవన్, ఖైరతాబాద్ ః÷ూ స్టేషన్ తదితర ప్రాంతాలలో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. వినాయక విగ్రహాలు వచ్చే రూట్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని.. భక్తులు, వాహనదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. బాలాపూర్ నుంచి వచ్చే ప్రధాన శోభాయాత్ర చార్మినార్, అబిడ్స్, లిబర్టీ, ట్యాంక్ బండ్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వెళ్తుందని తెలిపారు. ఆయా రూట్లో జనరల్ ట్రాఫిక్ అనుమతి ఉండదని చెప్పారు. ఇక సికింద్రాబాద్ నుంచి వచ్చే విగ్రహాలు ప్యాటీ-÷-న, పారడైజ్, రాణిగంజ్, కర్బలామైదాన్ నుంచి ట్యాంక్ బండ్ కు చేరుకుంటాయని చెప్పారు. టోలిచౌకీ, మెహిదీపట్నం నుంచి వచ్చేవి ఖైరతాబాద్ మీదుగా నెక్లెస్ రోడ్ చేరుకుంటాయని అన్నారు. టప్పచబుత్ర, ఆసిఫ్ నగర్ నుంచి వచ్చే విగ్రహాలకు ఎంజే మార్కెట్లోకి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ప్రధాన నిమజ్జన రూట్లలో సాధారణ వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయనున్నట్లు- తెలిపారు సీపీ జోయల్ డేవిస్. సౌత్ ఈస్ట్ జోన్ కేశవగిరి, చాంద్రాయణగుట్ట, మూసారాంబాగ్, చంచల్ గూడ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు మళ్లింపులు ఉంటాయని తెపారు. అలియాబాద్, మదీనా, నయాపూల్, ఎంజే మార్కెట్, దరుశిఫా ప్రాంతాలలో ట్రాఫిక్ ను మళ్లించనున్నట్లు- చెప్పారు. ఇదిలావుంటే శుక్రవారం కూడా ఖైరతాబాద్ వద్ద భక్తుల రద్దీ కొనసాగింది. మహాగణపతి దర్శనం నిలిపివేసినప్పటికీ శుక్రవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ నేపథ్యంలో గణనాథుడిని దూరం నుంచి చూసేందుకు నిర్వాహకులు అనుమతిస్తున్నారు. మరోవైపు శనివారం మహాగణపతి నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి.

## ధరణి బాగోతాలు బయటకు రాకుడదనే దుర్మార్గం

**హైదరాబాద్, సెప్టెంబర్5 ( వెలుతురు):**
ధరణి వివరాలు ప్రజలకు తెలియకూడదని గత ప్రభుత్వం వీఆర్వో, వీఆర్ఏలను తొలగించిందని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే ధరణి తప్పులను భూభారతితో సరిచేశామని అన్నారు. లేకుంటే వారి దుర్మార్గాలు తెలిసేవి కావని అన్నారు. ధన, భూదాహంతో భూమిని చెరబట్టాలని ధరణి తీసుకొచ్చారు. వారి దోపిడీకి అడ్డుగా ఉన్నారని వీఆర్వో, వీఆర్ఏలను తొలగించారు. నిజానికి తెలంగాణలో అన్ని పోరాటాలు భూమి చుట్టూనే తిరిగాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొమురంభీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, రావి నారాయణరెడ్డి తదితరులు భూమి కోసమే పోరాడారని తెలిపారు. భూమికి, తెలంగాణ ప్రజలకు మధ్య ఉన్న బంధం.. తల్లీబిడ్డకు ఉన్న సంబంధమన్న ఆయన.. భూమిని ఆక్రమించుకోవాలని చూసిన వారిని తెలంగాణ ప్రజలు తరిమికొట్టారన్నారు. గ్రామ పరిపాలన అధికారులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీఎం చేతులమీదుగా జీపీవోలకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమంలో రెవెన్యూ సిబ్బంది ఉవ్వెత్తున పాల్గొన్నారని అన్నారు. రాష్ట్ర సాధనలో రెవెన్యూశాఖ సిబ్బంది కీలకపాత్ర పోషించారని చెప్పారు. ఉద్యమంలో పాల్గొన్న సిబ్బందికి గత సీఎం మేలు చేస్తారని అందరూ ఆశించారని, కానీ ఆరోపణలు తట్టుకోలేక సిబ్బంది ఆత్మహత్య చేసుకున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజలను దోచుకున్నది రెవెన్యూ ఉద్యోగులే అన్నట్లు గత ప్రభుత్వం చిత్రీకరించిందన్నారు. రెవెన్యూశాఖ కావాలని పొంగులేటి అడగలేదు. వారి సమర్థత గుర్తించి ఇచ్చాం. ధరణితో పట్టు-కున్న దరిద్రాన్ని.. భూభారతితో తొలగించే ప్రయత్నం చేశాం. ప్రజలకు రెవెన్యూ అధికారుల వల్ల సమస్యలు రాలేదు. ధరణి వల్లే సమస్యలు వచ్చాయి. ప్రజల సమస్యలు పరిష్కరించాలంటే జీపీవోలు అందుబాటులో ఉండాలి. సాదాబైనామాల సమస్యలను అధికారులు పరిష్కరించాలని రేవంత్‌రెడ్డి తెలిపారు.

ఏ చిన్న లోపం లేకుండా అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా భూభారతి చట్టం తయారుచేశామని తెలంగాణ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పేదవాడి భూములకు భరోసా ఇచ్చేలా ఈ చట్టాన్ని రూపొందించామన్నారు. ధరణి ద్వారా ఏర్పడిన సమస్యలను గత ప్రభుత్వం పరిష్కరించలేదు. భూ భారతి చట్టం చేసే సమయంలో సీఎం నిద్రలేని రాత్రులు గడిపారు. మా ప్రభుత్వంలో అధికారులే ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరించారు. ప్రజలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సమస్యలు పరిష్కరించాం. చెప్పిన మాట వినలేదని గత ప్రభుత్వాధినేత గ్రామ రెవెన్యూ వ్యవస్థను రోడ్డున పడేశారు. కానీ, ప్రజాప్రభుత్వం మాత్రం గ్రామాల్లో రెవెన్యూ అధికారుల నియామకానికి శ్రీకారం చుట్టింది. డిసెంబర్ చివరిలో భూభారతి వెబ్‌సైట్‌లోని రికార్డులను ప్రింట్ తీసి ప్రదర్శిస్తాంఅని పొంగులేటి తెలిపారు.

## ప్రధాని మోడీతో లోకేశ్ భేటీ

సంస్కరణల అమలుపై ప్రధాని మోదీకి లోకేష్ అభినందనలు తెలిపారు. ప్రత్యేకించి విద్యారంగంలో ఉపయోగించే పలు రకాల వస్తువులపై పన్ను తగ్గించినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు మంత్రి లోకేష్. ఏపీలో పెట్టు-బడులు, పరిశ్రమల స్థాపన, సింగపూర్‌లో ఏపీ బృందం పర్యటన వివరాలను ప్రధానికి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని ప్రధానిని లోకేశ్ కోరారు. రాష్ట్రంలో ఐటీ-, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని.. ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు సహకారం అందించాలని కోరారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15నెలలుగా కేంద్రం సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నామని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను ఆయన వివరించారు. ప్రధాని స్పందిస్తూ.. రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేశ్ బహుకరించారు. మే 17న తన సతీమణి నారా బ్రాహ్మణి, కుమారుడు దేవాంశ్‌లతో మోదీని కలిసిన లోకేశ్.. నాలుగు నెలల వ్యవధిలో మళ్లీ ప్రధానమంత్రిని కలవడం విశేషం.

## ఛత్తీస్‌ఘడ్‌లో మరో ఎన్‌కౌంటర్

శుక్రవారంఉదయం దంతెవాడ- బీజాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. దంతెవాడ- బీజాపూర్ సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికలపై పోలీసులకు సమాచారం అందడంతో ప్రత్యేక దళాలు కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో రెండు వర్గాలు ఎదురుపడ్డాయి. దీంతో ఇరువైపులా కాల్పులు ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయి మరణించారు. సంఘటనా స్థలంలో ఆయుధాలు, బుల్లెట్లు-, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు భద్రతా దళాలు. ఈ ఎన్‌కౌంటర్ తర్వాత అక్కడ భద్రతను మరింత కట్టు-దిట్టం చేశారు. కాగా, మృతిచెందిన మావోయిస్టుల గుర్తింపు పనులు కొనసాగుతున్నాయి.

## ప్రెస్ క్లబ్ గణేష్ లడ్డును రూ. 40 వేలకు దక్కించుకున్న వర్దెల్లి బాపూరావు



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 05:** హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గణేష్ నిమజ్జనం కావడంతో లడ్డూ వేలంపాట జరిగింది. చాలామంది లడ్డును కైవసం చేసుకోవడానికి పోటీ పడడంతో ఈ వేలంపాట హోరా హోరీ గా సాగింది. చివరికి ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు వర్దెల్లి బాపూరావు రూ. 40 వేలకు లడ్డును సొంతం చేసుకున్నాడు. ఈ సందర్భంగా బాపూరావు మాట్లాడుతూ హైదరాబాద్ ప్రెస్ క్లబ్ గణేష్ లడ్డు ను దక్కించుకోవడం సంతోషంగా ఉన్నదన్నారు. గణేష్ ని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కోశాధికారి రాజేష్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ లు బాపురావును శాలువాతో సన్మానించి, అభినందించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉద్యోగులు సిబ్బంది, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం

**- కామారెడ్డి సభకు భారీగా ఏర్పాట్లు**

**- ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంతే సిఎం**

**- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్**



**హైదరాబాద్, సెప్టెంబర్5(వెలుతురు):** బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నట్లు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. కార్యకర్తలను కూడా పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఏర్పాటుకు సీఎం ఆదేశాలతో సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోనే ముందుకు వెళ్తాం. ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్‌రెడ్డే మళ్లీ సీఎం అవుతారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకొని వెళ్తున్నాం. క్రమశిక్షణ విషయంలోనూ ఎక్కడా రాజీపడటం లేదు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలి. సీబీఐలో కొంత లొసుగులు ఉన్నాయి. అది వాస్తవం అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నెల 15 వ తేదీకి పిసిసి పగ్గాలు చేపట్టి ఏడాది పూర్తి అయిందని, క్రమశిక్షణ విషయంలో కూడా ఎక్కడా రాజీపడలేదని తెలియజేశారు. బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నామని, కార్యకర్తలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొన్నారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. సిబిఐలో కొంత లొసుగులు ఉన్నాయని అది వాస్తవం అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళతామని, ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్ రెడ్డే మళ్లీ సిఎం అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## నిరసన తెలపడం ప్రజాస్వామ్య హక్కు

**హైదరాబాద్,సెప్టెంబర్5( వెలుతురు):** ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు అనే విషయం.. అదే రాజ్యాంగంపై ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డికి తెలియదా...? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. అబద్ధపు హామీలు, గారడీ గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన పాపానికి తమ చెప్పుతో తామే కొట్టుకునే దుస్థితి వచ్చిందని ఎల్లారెడ్డిపేట మండలకేంద్రానికి చెందిన రైతు లక్ష్మణ్ యాదవ్ తన గోసను వెల్లగక్కితే అక్రమ కేసుల పేరిట వేధిస్తారా..? అని ప్రశ్నించారు. యూరియా దొరకక కళ్లముందే పంట ఎండిపోవడంతో ఆక్రోశంలో మాట్లాడిన రైతుపై కక్షగట్టి అర్థరాత్రి నుంచి పోలీసులను అతని ఇంటిపైకి పంపించి రైతు లక్ష్మణ్‌ను అతని కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తారా..? దేశానికే అన్నం పెట్టే రైతుపై ఈ రకంగా అక్రమంగా కేసు బనాయించడం దుర్మార్గమైన చర్యే కాదు.. సీఎం దిగజారుడుతనానికి కూడా నిదర్శనం. ఇందిరమ్మ రాజ్యంలో బస్తా యూరియాకు దిక్కులేక అల్లాడుతున్న అన్నదాతలకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదా... రాజ్యాంగాన్ని పట్టు-కుని ఫోజులు కొట్టే రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలె అని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. పదేళ్లపాటు- ఎన్నడూ లేని యూరియా సంక్షోభాన్ని తన చేతకానితనంతో సృష్టించిన రేవంత్‌పై కోపాగ్నితో రగిలిపోతున్న లక్షలాది రైతులపై కేసులు పెట్టే దమ్ము ఈ సర్కారుకు ఉందా..? పల్లెపల్లెనా ఈ సర్కారుపై దుమ్మెత్తిపోస్తున్న రైతులందరిని అరెస్టు చేయడానికి ఈ పోలీసులు సరిపోరు. ఈ రాష్ట్రంలో ఉన్న జైళ్లు కూడా సరిపోవు. కడుపుకాలిన తెలంగాణ రైతులతో పెట్టు-కుంటే ఏం జరుగుతుందో రేవంత్ రెడ్డి, తన పాత గురువును అడిగి తెలుసుకుంటే మంచిది. ఇకనైనా ఈ అక్రమ కేసులు బనాయించి అమాయక రైతు లక్ష్మణ్‌ను వేధించడం మానుకోకపోతే, అతనికి రక్షణ కవచంగా బీఆర్ఎస్ ఉంటది. రాష్ట్రంలోని అన్నదాతలను బీఆర్ఎస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటది అని కేటీ-ఆర్ తేల్చిచెప్పారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.

## 18నుంచి ఎపి అసెంబ్లీ సమావేశాలు

రోజులు నిర్వహించాలనేది ఉభయ సభలు విడివిడిగా బీఏసీ సమావేశాలు నిర్వహించి నిర్ణయించనున్నాయి. అసెంబ్లీ సమావేశాలు18వ తేదీ ఉదయం 9 గంటలకు, కౌన్సిల్ సమావేశాలు ఉదయం 10 గంటలకు మొదలవుతాయి. మొదటి రోజు సమావేశం అనంతరం రెండు సభల బిఎసి సమావేశాలు జరుగుతాయి. ఆ రోజు సమావేశాల ఏజెండా, ఎన్ని రోజులు సభలు జరగాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటారు. ఈ సారి కూడా అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాబోమని ఇప్పటికే వైసీపీ అధినేత జగన్ చెప్పారు. అయితే, వరుసగా 60 అసెంబ్లీ పని దినాలు హాజరుకానిపక్షంలో అనర్హత వేటు పడుతుందని ఇప్పటికే డిప్యూటి స్పీకర్ రఘురామకృష్ణంరాజు వైసీపీ నేతల్ని హెచ్చరించారు. ఇలా ఉండగా, తిరుపతిలో సెప్టెంబరు 14, 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు- చేస్తున్నారు. ఈ సమావేశానికి దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు సదస్సుకు హాజరు కానున్నట్టు- ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి తొలిరోజు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారు. సమావేశాల ముగింపు రోజున గవర్నర్ హాజరుకానున్నారని ఏపీ స్పీకర్ తెలిపారు. సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు శ్రీవారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నామన్నారు. సెప్టెంబరు 18 నుంచి శాసనసభ సమావేశాలు జరగుతాయని, ఈమేరకు ఎమ్మెల్యేలకు సమాచారం పంపించినట్టు- కూడా అయ్యన్న పేర్కొన్నారు.

## ఆధ్యాత్మికతను జోడిస్తేనే జీవితానికి సార్ధకత ఎమ్మెల్యే











**ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 05:** మనిషి జీవితంలో ఆధ్యాత్మికతను జోడిస్తేనే సార్ధకత లభిస్తుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు ఆదిలాబాద్ లోని బెల్లూరి అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన ఓనమ్ వేడుకల కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా అతిథులు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా ఆలయ కమిటీ సభ్యులు అతిథులను శాలువా మెమొంటోలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన హిందూ ధర్మం గొప్పదనం గురించి ప్రపంచ దేశాలు అధ్యయనం చేస్తున్నాయని అన్నారు. భారత దేశంలోనే గుళ్ళ గోపరాలు నిర్మించి, యాగాలు జరిగేవని, ప్రస్తుతం సౌదీ అరేబియాలో సైతం పెద్దపెద్ద ఆలయాలను నిర్మించి యాగాలు చేపట్టడం మన హిందూ ధర్మం చాటి చెప్పిన గొప్ప శాంతి మంత్రం అన్నారు. ఇతర దేశాలు సైతం మన అడుగు జడల్లో నడుస్తున్నారంటే మన సంస్కృతి సాంప్రదాయాలను ఎంత గొప్పయో అర్థం చేసుకోవచ్చన్నారు. అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలని కోరిక మన దేశం గొప్పదనం అని అన్నారు.

## కరీంనగర్ లో ఘనంగా గణేశ నిమజ్జన ఉత్సవాలు ప్రారంభం

**- పాతబజార్ నెంబర్ 1 గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**- టవర్ సర్కిల్ మీదుగా నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు**

**- ప్రశాంత వాతావరణంలో గణనాథులను నిమజ్జనం చేయాలని కోరిన కేంద్ర మంత్రి**

**- టవర్ సర్కిల్ వద్దకు భారీగా తరలివచ్చిన భక్తులు**



**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 05:** కరీంనగర్ లో శుక్రవారం రోజున సాయంత్రం ఘనంగా గణేశ్ నిమజ్జనోత్సవాలు ప్రారంభమయ్యాయి. నగరంలోని పాతబజార్ వద్ద ఏర్పాటు చేసిన నెంబర్ 1 గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాతే గణేశ్ నిమజ్జన ఉత్సవాలు ప్రారంభం కావడం ఆనవాయితీ. 1946లో



ప్రారంభమైన ఈ సాంప్రదాయం నేటికీ కొనసాగుతోంది. అందులో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కొద్దిసేపటి క్రితం కరీంనగర్ పాతబజార్ నెంబర్ 1 గణేష్ మండపం వద్దకు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, భక్తులు వినూత్న రీతిలో బండి సంజయ్ కు స్వాగతం పలికారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో విధులు నిర్వహించిన పోలీసులను శాలువా కప్పి సన్మానించారు. అక్కడి నుండి నేరుగా కరీంనగర్ లోని టవర్ సర్కిల్ వద్దకు విచ్చేసి పూజల్లో పాల్గొన్నారు. మరోవైపు టవర్ సర్కిల్ వద్దకు భారీగా భక్తులు తరలివచ్చారు. యువకులు, చిన్నారులతో టవర్ సర్కిల్ కోలాహలంగా మారింది. సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలతో టవర్ సర్కిల్ సందడిగా మారింది. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే... గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా పూజలు అందుకున్న వినాయకుడు శుక్రవారం రోజున కరీంనగర్ లో నిమజ్జన ఉత్సవాలకు సిద్ధమయ్యారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. గత 79 సంవత్సరాలుగా పాతబజార్ లోని నెంబర్ 1 వినాయకుడికి పూజలు చేసిన తరువాతే మిగిలిన గణేశ్ విగ్రహాలన్నీ టవర్ సర్కిల్ మీదుగా నిమజ్జనోత్సవాలకు వెళ్లడం సాంప్రదాయంగా వస్తోంది. ఈసారి గణేశ్ మండపాల సంఖ్య పెరిగింది. ప్రతి ఇంట్లో, అపార్ట్ మెంట్లలోనూ గణేశ్ విగ్రమాలను ప్రతిష్టించారు. భక్తియుత వాతావరణంలో జై గణేశ్, జై శ్రీరాం, భారతమాతాకీ జై నినాదాల మధ్య ప్రశాంతంగా నిమజ్జన ఉత్సవాలను జరుపుకుందాం. దయచేసి తప్పుడు ప్రచారాలను నమ్మకండి. పోలీసులు, అధికారులకు సహకరించాలని కోరుతున్నా.

## బిఆర్ఎస్ పార్టీకి కెసిఆరే సుప్రీం

సమావేశంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ 3 పిల్లర్లు కుంగితే రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఆ సమయంలో బాహుబలి మోటార్లతో నీటిని ఎత్తిపోసుకోవచ్చు అని తెలియజేశారు. హైడ్రాతో హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని ఎన్నారైలు పెట్టుబడులు పెట్టడం లేదని హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయడంపై దృష్టి సాధించకుండా గూగుల్ ప్రచారంపై దృష్టిపెట్టడం దురదృష్టకరమని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించిందని తెలిపారు. పాలకులే నెగెటివ్ మైండ్ సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. లండన్ పర్యటనలో భాగంగా మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించింది. ఒకప్పుడు బెంగాల్ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే నానుడి ఉండేది. కానీ కేసీఆర్ పాలనతో 'తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది' అనే కాడికి తెచ్చాం. గత 10 ఏండ్లలో తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా ఉంది. తలసరి విద్యుత్ వినియోగంలో కూడా దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. జీఎస్‌డీపీ గ్రోత్‌లో తెలంగాణకు దరిదాపులో కూడా ఏ రాష్ట్రం లేదు. నల్లా ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని కేసీఆర్ అందించారు. మ్యానిఫెస్టోలో పెట్టు-కోకపోయినా ఇంటింటికీ తాగునీరు అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్. అసెంబ్లీలో వచ్చే ఎన్నికల నాటికి ప్రతి ఇంటికి నల్ల ద్వార నీళ్లియ్యకపోతే ఓట్లు- అడుగను అని చెప్పిన గొప్ప నాయకుడు. మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించి చూపించారు. తెలంగాణ రాకముందు హైదరాబాద్‌లో పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ఇచ్చేవారు. 4 గంటలకు కరెంటు- కట్ ఉండేది. గ్రామీణ ప్రాంతాల్లో 6 గంటల నుంచి 8 గంటల పవర్ కట్ ఉండేది. 60 ఏండ్లలో కాని పనిని కేసీఆర్ ఒక్క సంవత్సరంలో సాధించి 24 గంటల నాణ్యమైన కరెంటు-ను అందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కేసీఆర్ ప్రతీ ఉదయం విద్యుత్‌పై సమీక్ష చేసి, పవర్ కొనుగోలు - టైమ్స్‌ని చూసేవారు. తర్వాత మిషన్ భగీరథ ప్రోగ్రెస్ చూసేవారు. అంకితభావంతో పనిచేసేవారు. అందుకే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. మిషన్ భగీరథను ఆదర్శంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం కూడా మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని చేపట్టింది. పదేండ్లయినా కూడా భారతదేశంలో 'హర్ ఘర్ జల్' పూర్తికాలేదు. కానీ తెలంగాణలో మూడేండ్లలోనే మిషన్ భగీరథను పూర్తి చేసుకున్నాం. వ్యవసాయానికి సాగునీరు, తాగునీరు అందుతాయి. మిషన్ కాకతీయ ద్వారా మూడేండ్లలో దాదాపు 30 వేల చెరువులను పునరుద్ధరించాం. ఈ కార్యక్రమం మొత్తం దేశం దృష్టినే ఆకర్షించింది. దీనిని ఆదర్శం తీసుకుని అమృత సరోవర్ కార్యక్రమాన్ని చేపట్టిన కేంద్రం.. అధ్యయనం చేయడానికి రాష్ట్రానికి అధికారులను పంపించింది. రైతుల కోసం దేశంలోనే నేరుగా నగదు బదిలీ చేసిన ఒకే ఒక కార్యక్రమం రైతుబంధు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 7.7 శాతం గ్రీన్ కవర్‌ని పెంచి ఇండియాలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచింది. అదేవిధంగా ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దారు. ఎన్నికల ముందు ఒకాయన కేసీఆర్ 24 గంటలు కరెంటు- ఇచ్చిండు, నేను 48 గంటలు కరెంటు- ఇస్తా అని చెప్పిండు. కేసీఆర్ కల్యాణ లక్ష్మి కింద రూ.లక్ష ఇస్తున్నారు కదా, మేము తులం బంగారంతో పాటు- రూ.లక్ష ఇస్తామన్నారు. ఆంధ్రాలో ఒక ఎకరా అమ్మితే తెలంగాణలో పదెకరాలు వచ్చేది అని అనేవారు.

ఇప్పుడు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రలో పది ఎకరాలు కొనవచ్చు. ఇప్పుడు రూ.10 లక్షలు తక్కువకు అమ్ముదామంటే ఎవరూ కొనేవాళ్లు లేకుండా పోయింది. కాళేశ్వరం మోటర్లను మిడ్ మానేరు నుంచి ఆపరేట్ చేస్తాం. 37 లక్షల ఎకరాల ఆయకట్టు-కు నీళ్లు వస్తాయి. సాధారణ వర్షపాతం ఉన్న సంవత్సరంలో ఎల్లంపల్లి నుంచి కాళేశ్వరం మోటర్లు ఆన్ చేసుకుంటే అక్కడినుంచి నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. . ఎక్కడ వర్షపాతం లేకున్నా మేడిగడ్డ వద్ద నీళ్లు ఉంటాయి. 37 లక్షల ఎకరాలకు సాగునీరు, 60 శాతం తెలంగాణకు తాగునీరు పరిశ్రమలకు 60 టీ-ఎంసీలు ఇవ్వొచ్చు. కాళేశ్వరంలో 141 టీ-ఎంసీల నీటి నిల్వ సామర్థం ఉంది. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీళ్లు తీసుకెళ్తానని రేవంత్ రెడ్డి అన్నాడు. రూ.7 వేల కోట్లతో -టె-ండర్లు కూడా పిలిచారు. కాళేశ్వరం కూలిపోతే మల్లన్న సాగర్ నుంచి నీళ్లను మూసీకి ఎలా తీసుకెళ్తావు రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. గంధమల్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశావు. దానికి ఆధారం కాళేశ్వరం, మల్లన్న సాగరే కదా. కాళేశ్వరం లేకున్నా రికార్డ్ పంట పండిందని ఉత్తంకుమార్ రెడ్డి అంటున్నారు. మీ ప్రభుత్వం వచ్చాక ఒక చెరువు దగ్గర ఒక చెక్ డ్యాం కట్టారా?, ఒక ప్రాజెక్టు కట్టారా?, ఒక ఎకరానికి అయినా నీళ్లు ఇచ్చారా అని ఆయనను అడిగా. మరి ఇంత పంట ఎలా సాధ్యమైందని ప్రశ్నించా. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదని' హరీశ్ రావు అన్నారు.

# సంపాదకీయం.. వ్యవసాయం సంస్కరణలు చేపట్టాలి



ఒక్కో రైతుది ఒక్కో బాధ..ఒక్కో గాధ.. కన్నీరు లేని రైతు కనిపించడు. ఏ పంట వేసినా కన్నీరు దిగమింగుకుని మనకు అన్నం పెడుతున్నాడు. అంటే ఒక్కొక్కరూ ఒక్కో పంటతో మన నోట్లో ముద్ద దిగడానికి, మనం భూమ్మీద బతకడానికి ఆసరాగా నిలబడుతున్నారు. మనకు ఆక్సిజన్ ఎక్కిస్తున్నారు. కానీ వారు మాత్రం ఎలాంటి ఆసరా లేకుండా సత్తువ తగ్గి పోతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా వారిని గుర్తించడం లేదు. మొన్నటి వర్షాలు, వరదలకు లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వారిని ఎప్పటికి ఆదుకుంటమో తెలియదు. అరకొర సాయంతో వారిని మోసం చేయడం చూస్తున్నాం. రైతులకు గట్టిగా నిలబడి ఆదుకునే కార్యక్రమాలు చేపట్టాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలకు ప్రోత్సాహాలు పెరగాలి. బ్యాకులు ఇతోధికంగా వారికి రుణాలు ఇవ్వాలి. ఇకపోతే లక్షకోట్ల విలువైన వంటనూనెలు దిగుమతి చేసుకుంటున్నామని ప్రధాని మోడీ తాజాగా తెలిపారు. విదేశీ వస్తువుల కన్నా స్వదేశీ వస్తువులను వాడమని చెప్పారు. జిఎస్టీ సంస్కరణల గురించి గొప్పలు చెప్పటిన ప్రధాని మోడీ...మార్కెట్లో ఆషాడం సేల్ లాగా జిఎస్టీని తీసుకుని వచ్చారు. జిఎస్టీ పన్నుల మోత మోగించింది వారే. ఇప్పుడు తగ్గించి గొప్పలు చెప్పుకుంటున్నది వారే. నిజంగానే సంస్కరణలపై చిత్తశుద్ధివుంటే వ్యవసాయ సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. మనదేశంలో పండే పంటలను తిందామని పిలుపు ఇవ్వాలి. కార్యాచరణ చేపట్టాలి. మన నేలలన్నీ నూనెలు పండిస్తున్నాయి. కానీ ఇక్కడ నువ్వులు, వేరుశనగ, పొద్దుతిరుగుడు లాంటి నూనె గింజలు పండించినా ఆదుకునే దిక్కు లేకుండా పోతోంది. నూనెల దిగుమతి కోసం తగలేస్తున్న లక్షకోట్లు తక్కువేం కాదు. తలచుకుంటే ఈ దిగుమతులను ఆపలేని పనికాదు. కానీ మోడీ గత పదేళ్లుగా ఈ విషయంలో ఎందుకు ఆలోచన చేయడం లేదన్నదే ప్రశ్న. దేశీయంగా నూనె పంటలను ప్రోత్సహించడం పెద్ద పనేం కాదు. ఆరోగ్యానికి కూడా మంచిది. కానీ అలా చేయడానికి ప్రభుత్వాల వద్ద పథకాలు లేవు. ప్రోత్సహించా లన్న దమ్ము లేదు. అందుకే ఏ పంట వేసినా రైతులు అల్లకల్లోలం అవుతున్నారు. మొన్నటికి మొన్న మామడి రైతు, అంతకుముందు వరి, జొన్న, మొక్కజొన్న రైతులు నానా యాతన పడ్డారు. ఇప్పుడు ఉల్లిరైతుల వంతు కూడా వచ్చింది. రిటైల్‌గా మనమంతా కిలో 25 పెట్టి కొంటున్న ఉల్లి రైతులకు మాత్రం పది రూపాయలకు కూడా గిట్టుబాటు చేయడం లేదు. ఉల్లి రైతులను నష్టాల ఘాటు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గత ఏడాదితో పోలిస్తే ధర భారీగా పతనమైంది. మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు ఉల్లిని రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ధరకు ఇప్పటికే కొంత సరుకును కొనుగోలు చేసింది. అయితే, ఈ ధర తమకు ఏ మాత్రమూ గిట్టుబాటు- కాదని రైతులు చెప్తున్నారు. పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉందని, తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించినా పెద్దగా ఫలితం రాలేదు. ఏలా ఇదో ప్రహసనంగా మారుతోంది. ఇటీవల వరకు వర్షాలు కురవడంతో పంట పాడవుతుందని రైతులు తీవ్ర ఆందోళన చెందారు. ఉల్లిని దాచుకోవడానికి, అమ్ముకోవడానికి ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం వర్షాలు తెరపివ్వడంతో వెంటనే విక్రయించుకుంటున్నారు. మళ్లీ వర్షాలు పడితే ఉల్లి కుళ్లిపోతుందనే భయం వారిని వెంటాడుతుండడంతో కోతలపై దృష్టి పెట్టారు. ఉల్లి రైతుల కష్టాలు, నష్టాలపై పత్రికల్లో వచ్చిన కథనాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ కర్నూలు మార్కెట్ యార్డ్‌లో మార్క్‌ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలును ప్రారంభించారు. సెప్టెంబర్ నెల మొత్తం ఈ సంస్థ ద్వారానే ఉల్లిని అదే ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఎకరాకు 70 క్వింటాళ్ల ఉల్లి దిగుబడి వస్తోంది. క్వింటాలు రూ.1,200 లెక్కన కొంటే రైతుకు రూ.84 వేలు మాత్రమే లభిస్తుంది. ఎకరా ఒక్కంటికీ రూ.66 వేల నష్టం వస్తోంది. తమకు గిట్టుబాటు- ధర కల్పించాలని కోరుతున్నారు. సెప్టెంబర్ మధ్యలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు ఆపేసినా, అక్టోబర్‌లో కొనుగోలు చేయకపోయినా రైతుకు నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు నిర్ణయం ఆలస్యం కావడంతో కొందరు రైతులు అప్పటికే తమ పంటను మరింత తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వచ్చింది. మెత్తబడిన, తడిసిన, కుళ్లిన ఉల్లిని వేరు చేసి తేవాలని మార్క్‌ఫెడ్ అధికారులు చెప్తున్నారు. రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ నంబరు, ఇ-పాస్ రిసిప్ట్ ఇస్తే సరుకును తీసుకొని రశీదు ఇస్తున్నారు. వారం రోజుల్లో డబ్బులు జమ అవుతాయని అధికారులు చెబుతున్నారు. సకాలంలో ప్రభుత్వం డబ్బులు జమ చేయకపోతే ధాన్యం బకాయిలులాగ ఉల్లి బకాయిలూ మిగిలిపోయే అవకాశం ఉందనే ఆందోళన రైతుల్లో ఉంది.సుంకాలు తగ్గించి ఎగుమతులు పెంచాలి. కనీసం రూ.3 వేలకు ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుకుం టున్నారు. ఇకపోతే నూనెల దిగుమతులు తగ్గించుకోవడం ద్వారా విదేశీ మారకాన్ని మిగిల్చవచ్చు. ఈ డబ్బును రైతులకు కేటాయిస్తే వారు బ్రహ్మాండగా అన్ని నూనె గింజలను పండించగలను మన భూముఉల కూడా అందుకు అనుగుణంగా ఉన్నాయి. ఈ క్రమంలో కేంద్రం నిర్ణయం తీసుకోవాలి. నూనె గింజల పంటలకు ప్రోత్సాహం ఇవ్వాలి. కేవలం పామాయిల్‌పై కాకుండా నువ్వులు, వేరుశనగ పంటలు పండించగి గానుగ నూనెలను ప్రాచుర్యంలోకి తీసుకుని రావాలి. యూరియా వంటి రసాయన ఎరువులకు చెక్ పెట్టాలి. సేంద్రియ వ్యవసాయంతో దేశాన్ని ఆరోగ్యకరంగా నిలపాలి. మన పంటలు మనం తిందామన్న నినాదం రావాలి. అప్పుడు రైతులకు,ప్రజలకు కూడా మేలు జరుగుతుంది. ఇకపోతే అమెరికా పన్నుల భారం రాష్ట్రంలోని ఆక్వా రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. సముద్ర ఉత్పత్తిలోను, రైతులు పెంచే చెరువుల్లో ను రొయ్యలు ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించాయి. భారత్ నుండి 67 దేశాలకు ప్రధానంగా అమెరికాకు రొయ్యలు ఎగుమతి అవుతున్నాయి. దేశ ఉత్పత్తిలో 70 శాతం ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగుతోంది. దేశ ఎగుమతుల్లో 60 శాతం ఆంధ్రా నుండే. ఇందులో 28 నుండి 30 శాతం అమెరికాకు వెళుతోంది. ఎపి రాష్ట్రంలో జరుగుతున్న రూ.25,000 నుండి రూ.30,000 కోట్ల విలువైన రొయ్యల ఉత్పత్తిలో సింహ భాగం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుండే. ఉమ్మడి తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలతోపాటు- ఇటీవల కాలంలో రాయలసీమ జిల్లాల్లో కూడా ఉత్పత్తి జరుగుతోంది. ఆంధ్రతోపాటు- తమిళనాడు, ఒరిస్సా, కేరళ తదితర రాష్ట్రాల్లోనూ ఉత్పత్తి ఉంది. దేశంలో 10 లక్షలకు పైగా ఆక్వా రైతులు వుండగా రాష్ట్రంలో 2.50 లక్షల రొయ్యల రైతులుంటారని అంచనా. మొత్తం ఆక్వా రంగంపై 30-40 లక్షల మంది ప్రత్యక్ష పరోక్ష ఉపాధి పొందుతున్నారని అంచనా. అమెరికా పన్నుల నేపథ్యంలో దేశ ఆక్వా రంగానికి అందునా ఆంధప్రదేశ్, గోదావరి జిల్లాలకు తీవ్ర నష్టం, కుదుపు ఉంటుంది. ఆక్వా రైతాంగం తీవ్ర ఆందోళన, ఆవేదన, ఆగ్రహంతో ఉన్నారు. అతి పెద్ద దేశమైన చైనా మాదిరిగా ఎదిరించే శక్తి, పన్నులకు ప్రతిగా పన్నులు వేసే ధైర్యం మన ప్రభుత్వానికి లేదు. ఆక్వా ఉత్పత్తులకు దేశీయంగా మార్కెట్ సౌకర్యం కల్పించాలి. వ్యవసాయ, ఆక్వా రంగ రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. కష్టాలతో అనేక సమస్యలను ఎదుర్కొంటూ పండిస్తున్న రైతులకు ఏటా దెబ్బమీద దెబ్బ పడుతున్నా పరిష్కార దిశగా చర్యలు కానరావడం లేదు.

# అవినీతి, అహంకారం, అప్రమత్తత లేమి..

# బీఆర్ఎస్ క్షీణతకు మూలాలు...

**భారతదేశం స్వతంత్ర సార్వభౌమ దేశంగా అవతరించి దాదాపు 79 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ ఎనిమిది దశాబ్దాల్లో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి. ఆర్థిక వ్యవస్థ నుండి సామాజిక జీవనం వరకు, రాజకీయ వ్యవస్థ నుండి ప్రజల ఆలోచనా విధానం వరకు విశేషమైన పరిణామాలు జరిగాయి. అయినా ఒక ప్రశ్న మాత్రం ఎప్పటికీ నిలిచే ఉందిస్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల కలలు నెరవేరాయా? గాంధీ, నెహ్రూ, పటేల్, అంబేద్కర్ వంటి నేతలు ఊహించిన సమానత్వం, పారదర్శకత, ప్రజా పాలన నేటి భారతదేశంలో కనబడుతున్నదా? వాస్తవం ఏమిటంటే, ప్రజాస్వామ్యం క్రమంగా కొద్ది కుటుంబాల ఆధీనంలో పడిపోయింది. వారసత్వ రాజకీయం, కులపరమైన ఆధిపత్యం, మతపరమైన లెక్కలు, అవినీతి వంటి అంశాలు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచాయి. తెలంగాణలోని బీఆర్ఎస్ పరిస్థితి కూడా ఇందుకు మినహాయింపు కాదు.**




2001లో కె. చంద్రశేఖర్ రావు నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడినప్పుడు అది నిజమైన ప్రజా ఉద్యమ పార్టీగా నిలిచింది. తెలంగాణ రాష్ట్రం సాధించడమే లక్ష్యంగా ఏర్పడిన ఆ పార్టీ 2014లో ఆ కలను నిజం చేసింది. కేసీఆర్ ఆ సమయంలో ప్రజల మన్నన పొందిన ఉద్యమ నాయకుడు. "ప్రజల కోసం" అన్న నినాదంతో తెలంగాణ జనసమూహాన్ని తనవైపు తిప్పుకున్నాడు. కానీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ పార్టీ క్రమంగా ప్రజా ఆశయాలను పక్కన పెట్టి కుటుంబ ప్రయోజనాల కోసం నడిచే యంత్రంగా మారింది. ముఖ్యమంత్రి పదవిని తన చేతుల్లోనే ఉంచుకోవడం, మంత్రివర్గంలోనూ తన కుటుంబ సభ్యులకు కీలక బాధ్యతలు ఇవ్వడం, కేటీఆర్‌ను వారసుడిగా ప్రొజెక్ట్ చేయడం, కవితకు జాతీయ రాజకీయాల్లో ప్రాధాన్యం కల్పించడం, హరీశ్ రావును సమతూకం కోసం వినియోగించడం వంటి చర్యలు ఆ పార్టీ పాలనలో స్పష్టంగా కనిపించాయి. ప్రజా పార్టీగా గుర్తింపు పొందిన బీఆర్ఎస్, క్రమంగా "కుటుంబ పార్టీ" అనే ముద్ర వేసుకుంది. ఇటీవలి కాలంలో జరిగిన పరిణామాలు అయితే ఆ పార్టీ భవిష్యత్తుపై గంభీరమైన ప్రశ్నార్థకాన్ని రాశాయి. కవిత తన తండ్రి కేసీఆర్‌కు రాసిన లేఖ బయటకు రావడం, అందులో చేసిన ఆరోపణలు పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీశాయి. "కేసీఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయి", "నన్ను బయటకు పంపే కుట్ర జరిగింది", "మా కుటుంబం విచ్ఛిన్నమైతేనే కొందరికి అధికారం వస్తుంది", "రేపు ఇదే ప్రమాదం కేటీఆర్‌కి వస్తుంది" వంటి వ్యాఖ్యలు కేవలం వ్యక్తిగత విభేదాలకే పరిమితం కాలేదు. అవి బీఆర్ఎస్ పునాదులను కదిలించేంతటి ఘోషలుగా మారాయి. అమెరికా పర్యటన నుంచి తిరిగి వచ్చిన కవిత శంషాబాద్ విమానాశ్రయంలోనే మీడియా ముందు తన ఆవేదనను బహిరంగంగా వ్యక్తం చేయడం, ఆ తరువాత తెలంగాణ జాగృతి వేదికను మళ్లీ బలపరచడం ఆమె వ్యూహాత్మక కదలికలుగా కనిపించాయి. ఈ విభేదాలను పరిష్కరించేందుకు దామోదర్ రావు, గండ్ర మోహన్ రావు వంటి కేసీఆర్ సన్నిహితులు ప్రయత్నించినా, కవిత వెనక్కి తగ్గలేదు. చివరికి బీఆర్ఎస్ కఠిన నిర్ణయం తీసుకుని కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.

ఇది కేవలం బీఆర్ఎస్ చరిత్రలోనే కాదు, భారత రాజకీయ చరిత్రలోనూ అరుదైన సంఘటన. ఒక పార్టీ వ్యవస్థాపకుడు తన సొంత కూతురినే అంతర్గత విభేదాల కారణంగా సస్పెండ్ చేయడం అరుదుగా వినిపించే ఘట్టం. ప్రజల్లో అయితే వేరే రకమైన స్పందన కనిపిస్తోంది. "పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడ పోయింది ఈ పోరాటం? ఇప్పుడు పార్టీ నుంచి దూరం అయిన తర్వాతే ఎందుకు గుర్తొచ్చింది?" అని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. అదే సమయంలో బీఆర్ఎస్‌పై ఉన్న అసంతృప్తి ఈ కుటుంబ విభేదాల కారణంగా మరింత బహిర్గతమైంది. అవినీతి, అహంకారం, బంధుప్రీతి పార్టీని లోపల నుంచి తినేశాయని ప్రజలు గట్టిగా చెబుతున్నారు. అవినీతి బీఆర్ఎస్ పతనానికి ప్రధాన కారణంగా నిలిచింది. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి ప్రాజెక్టుల్లో పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తబడ్డాయి. కాంట్రాక్టుల కేటాయింపులో బంధుప్రీతి స్పష్టంగా బయటపడింది. "ప్రజలు బిచ్చగాళ్లు" అన్న భావనను వ్యక్తం చేసిన కొన్ని వ్యాఖ్యలు ప్రజల్లో తీవ్ర అసహనాన్ని రేపాయి. విశ్వసనీయతే ప్రజాస్వామ్యంలో నాయకుడి మూలధనం. కానీ బీఆర్ఎస్ అది కోల్పోయింది. అహంకారం కూడా ఆ పార్టీని దెబ్బతీసిన మరో కారణం. కేసీఆర్ పదవిలో ఉన్నంతకాలం ప్రజలతో నేరుగా మమేకం కావడం తగ్గిపోయింది. ప్రజల సమస్యలు వినే సంస్కృతి బలహీనపడింది. "మేమే అన్నీ తెలిసినవాళ్లం" అనే అహంకారం పాలనలో ప్రతిబింబించింది. అప్రమత్తత లేమి కూడా బీఆర్ఎస్ క్షీణతకు దారితీసింది. 2018లో రెండోసారి అధికారం సాధించిన తర్వాత బీజేపీ క్రమంగా గ్రామస్థాయికి చొచ్చుకుపోతున్న సంకేతాలను పట్టించుకోలేదు. కాంగ్రెస్ తిరిగి బలపడుతున్న వాస్తవాన్ని గుర్తించలేదు. ప్రజా సమస్యలపై స్పందన ఆలస్యమైంది. ఫలితంగా 2023 ఎన్నికల్లో ఘోర పరాజయం తప్పలేదు. ఈ పరిస్థితి కేవలం బీఆర్ఎస్‌కే పరిమితం కాలేదు. దేశవ్యాప్తంగా కుటుంబ ఆధారిత పార్టీలకు ఇదే సమస్య. కాంగ్రెస్‌లో వారసత్వ రాజకీయంపై అసహనం వ్యక్తమైంది. సమాజ్‌వాదీ పార్టీలో అఖిలేష్ యాదవ్‌తో అంతర్గత విభేదాలు, ఎన్సీపీలో చీలికలు, జేడీఎస్‌లో అధికార పోరాటాలు, శివసేనలో విడిపోయిన వర్గాలు,ఇవి ఒకే ధోరణిని సూచిస్తున్నాయి. డీఎంకేలో కరుణానిధి కుటుంబ విభేదాలు, ఆర్జేడీలో లాలూ కుమారుల మధ్య పోరాటాలు, వైఎస్ఆర్సీపీలో షర్మిల సమస్యలు, తెలుగుదేశం పార్టీలో గత చీలికలు ఇవి కూడా అదే చెప్పుతున్నాయి. ప్రజాస్వామ్యం వ్యక్తుల ఆస్తి కాదు. అది ప్రజల అధికారం. కుటుంబాలు, కులాలు, మతాలు దాన్ని తమ బానిసలా వాడుకోవాలనుకుంటే ప్రజల తీర్పు వీధుల్లోనే వినిపిస్తుంది. ఇప్పుడు సహజంగానే ఒక ప్రశ్న తలెత్తుతోందిబీఆర్ఎస్ పునరుద్ధరణ సాధ్యమా లేక ఇది ఆ పార్టీ అంతానికి సంకేతమా? తెలంగాణలో బీఆర్ఎస్‌కు ఇంకాకేడర్ బలంగా ఉంది. కేటీఆర్ యువ నాయకుడిగా కొంత ఆకర్షణ కలిగిస్తాడు. కానీ ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందడం అంత సులభం కాదు. కుటుంబాధిపత్యాన్ని తగ్గించడం, అవినీతిపై గట్టి చర్యలు తీసుకోవడం, ప్రజలతో నేరుగా మమేకం కావడం, విపక్షాలపై మాత్రమే దాడి చేయకుండా ప్రజా సమస్యలకు పరిష్కారం చూపడయిఇవన్నీ అవసరం. బీఆర్ఎస్ పరిస్థితి కేవలం ఒక పార్టీ కథ కాదు. ఇది దేశంలోని అన్ని కుటుంబ పార్టీలకూ ఘోర హెచ్చరిక. ప్రజలు ఇక మోసపోవడం లేదు. వారసత్వం, బంధుప్రీతి, అవినీతి ఆధారంగా నడిచే రాజకీయాలకు ఇక చోటు లేదు. కాలమే చెబుతుంది, బీఆర్ఎస్ తిరిగి పునర్జన్మ పొందుతుందా లేక చరిత్రలో ఒక అధ్యాయంగా మిగిలిపోతుందా. కానీ ఒక విషయం మాత్రం ఖాయం,ప్రజల తీర్పే ఎప్పటికీ చివరి మాట.

మన్నారం నాగరాజు



# ధన్వంతరి ఆస్తులు అమ్మి బాధితులకు న్యాయం చేయాలి

**- ధన్వంతరి అగ్రీవ్డ్ ఇన్వెస్టర్స్ అసోసియేషన్**



**బషీర్ బాగ్ వెలుతురు 5 సెప్టెంబర్:**
రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ధన్వంతరి ఇంటర్నేషనల్ సంస్థ (డీఎఫ్ఐ) ఆస్తులు అమ్మి బాధితులకు న్యాయం చేయాలని ధన్వంతరి అగ్రీవ్డ్ ఇన్వెస్టర్స్ అసోసియేషన్ (డీఏఐ) కోరింది. ఈ మేరకు శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఏఐ అధ్యక్షులు అన్నం రాజు నాగరాజు, మాజీ అధ్యక్షులు ఆత్రేయ శర్మ, సెక్రటరీ అచ్యుతనంద రంగారావు, వైస్ ప్రెసిడెంట్ సుసుర్ల నర్సింహా మూర్తి లు మాట్లాడుతూ.. బాధితులకు అనుకూలంగా నాంపల్లి ఏంఎస్జే కోర్ట్ తీర్పు వెలువరించిందని, తీర్పు అనుకూలంగా రావడానికి కృషి చేసిన సీసీఎస్ డీసీపీ శ్వేతా, ఏసీపీ ఆదినారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు. సీసీఎస్ ఆఫీసర్స్ సలహా, సూచనల మేరకు ఈ అసోసియేషన్ స్థాపించి డీఎఫ్ఐ సంస్థలో పెట్టుబడి పెట్టి మోసపోయిన వివిధ సంస్థలను, వ్యక్తులను ఒక తాటిపై తీసుకొచ్చి 400 మంది సభ్యులతో అసోసియేషన్ ఏర్పడిందని వివరించారు. 1700 మంది బాధితులు 220 కోట్ల పైగా పెట్టుబడులు పెట్టి మోసపోయామని చెప్పారు. ఇందులో చాలా మంది వృద్ధులని పేర్కొన్నారు. ఎన్నో ప్రయాసలు ఓర్చి దాచుకున్న సొమ్మును అధిక వడ్డీ ఆశపడి కి డీఎఫ్ఐ లో పెట్టుబడి పెట్టి మోసపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ధన్వంతరి సంస్థ వారు బాధితులతో సామరస్య పూర్వకంగా పరిష్కార దిశగా ప్రయత్నం చేయాలని డీఏఐ కోరింది. బాధితులకు మూలధనంతో పాటు వడ్డీ సొమ్ము చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు.

## జీఎస్టీ స్లాబ్ తగ్గింపుపై టీడీపీ జాతీయ నేత జె.దశరథ్ హర్షం వ్యక్తం

**వెలుతురు, హైదరాబాద్ సెప్టెంబర్ 05 :**



జీఎస్టీ స్లాబ్ తగ్గింపుపై కేంద్రం తీసుకున్న నిర్ణయం పట్ల తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి జె.దశరథ్ హర్షం వ్యక్తం చేశా రు. జీఎస్టీ స్లాబ్లను మారుస్తూ తీసు కువచ్చిన సంస్కరణల్ని పార్టీ తర పున తాము స్వాగతిస్తున్నట్లు శుక్ర వారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. గత రెండురోజులుగా ఢిల్లీలో జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో 56వ జీఎస్టీ సమావేశంలో గతంలో ఉన్న నాలుగు స్లాబ్లను తీసివేసే వాటిస్తానంలో రెండు స్లాబుల విధానికి కేంద్ర ఆర్థికశాఖ పూను కోవడం హర్షించ పరిణామం అన్నారు. ఈ నిర్ణయం వల్ల నిత్యావసరాలు, విద్యా, ఆరోగ్యరంగం, వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన పన్నులు గణనీయంగా తగ్గుతాయన్న పేర్కొన్నారు. ఈ నిర్ణయం పేదలకు వరంగా మారనుందని, ఇది అభివృద్ధి కారకం కానుందన్నారు. సమాజం లోని వేర్వేరు వర్గాలకు ప్రత్యేకించి రైతుల నుంచి వ్యాపారుల వరకూ ప్రయోజనం కలుగుతుందనీ దశరథ్ పేర్కొన్నారు. జీఎస్టీ సమావేశాలలో సీఎం చంద్ర బాబు నాయుడు పలు మార్లు కొన్నీ మార్పులు చేర్పులు చేయాలని చెప్పినట్లు గుర్తు చేశారు. ఇలాంటి విప్లవాత్మక నిర్ణయం తీసు కున్న ప్రధాని నరేంద్ర మోదీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ అభి నందనలు తెలియచేస్తున్నట్లు పేర్కొ న్నారు.

## డివిజన్ లో వినాయకులను దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ దంపతులు





**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 05:**
శుక్రవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ డివిజన్ లో ఉన్న విట్టల్ వాడి, బగ్గి ఖానా, స్కై లైన్ టేటర్, స్ట్రీట్ నెంబర్ 5 మరియు ఇతర వినాయకులను దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితోపాటు కాంగ్రెస్ నాయకులు మహేష్, జైస్వాల్, జాకీ, శేఖర్, అభిషేక్, శ్రీనివాస్ గౌడ్, బిండియా, సుజాత, అనూష తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలు దేశానికి గొప్ప కానుక..వంశీ రెడ్డి...



**కూకట్ పల్లి సెప్టెంబర్ 5 వెలుతురు:**
జీఎస్టీ సంస్కరణలు భారత దేశ ప్రజలకు గొప్ప కానుక అని వివేకానంద నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు డాక్టర్ ఎన్. వంశీ రెడ్డి అన్నారు. జీఎస్టీ సంస్కరణలు చేసిన సందర్భంగా వంశీ రెడ్డి ఆధ్వర్యంలో వివేకానంద నగర్ జాతీయ రహదారి వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్ర పఠానికి పాలాభి శేకం చేశారు. ఈ సందర్భంగా వంశి రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కట్టించిన జీఎస్టీ రేట్లు తగ్గింపు ప్రక్రియల, సంస్కరణల ద్వారా సామాన్యులు, రైతులు, ఎంఎస్ఎమ్ఈలు, మధ్యతరగతి మహిళలు, యువతకు నేరుగా ఆర్థిక ఉపశమనం కలిగే విధంగా తీసుకున్న నిర్ణయాలను స్వాగతిస్తున్నామని వారు అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులకు, నాయకురాళ్ళు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రంగిన్ యూత్ ఆధ్వర్యంలో బేగంబజార్ లో భారీ మూడు ముఖాలతో విగ్నేశ్వరుడు

**- భక్తులను అమితంగా ఆకట్టుకుంటున్న విగ్నేశ్వరుడు**

**- ప్రతిరోజు 10 వేలకు పైగా భక్తులు సందర్శన**



**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 05:**
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బేగంబజార్ స్వస్తిక్ మిర్చి చౌరస్తా వద్ద రంగీన యూత్ క్లబ్, రంగిన్ వ్యాయామశాల సంయుక్త ఆధ్వర్యంలో అధ్యక్షులు భవాని శంకర్ చౌదరి, కోశాధికారి సత్యనారాయణ భగత్, భోళారంజి, విజయ శంకర్ చౌదరి, రూప్ చంద్ చౌదరి, బజ్జు పైల్వాన్, నందు శంకర్, పవన్ గోప్, రాజారాం చౌదరి ల నేతృత్వంలో సుమారు 20 ఫీట్లు ఎత్తున్న మూడు ముఖాల భారీ గణనాథుని ఏర్పాటు చేశారు. దీంతో ఒక్కసారిగా బేగంబజార్ లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లు వీరుస్తుంది. ఈ సందర్భంగా భవాని శంకర్ చౌదరి, విజయ శంకర్ చౌదరి లు మాట్లాడుతూ.. బేగంబజార్ లో గత 48 సంవత్సరాలుగా వినాయకుని నవరాత్రుల్లో వివిధ రూపాలలో గణనాథులను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించే నిర్వహించుకునే ఆనవాయితీ వస్తుందన్నారు. ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి అర్ధరాత్రి రెండు గంటల వరకు భక్తులు వేల సంఖ్యలో విగ్నేశ్వరుని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తున్నారని తెలిపారు. గత సంవత్సరం కంటే ఈసారి మూడు ముఖాలతో ఉన్న విగ్నేశ్వరుని ఏర్పాటు చేయడంతో భక్తులు అమితంగా ఆకట్టుకుంటున్నారు. ఈనెల 6న అనంత చతుర్థిని పురస్కరించుకొని సామూహిక గణేష్ ఉత్సవాల్లో భారీ వాహనం పైన భాజా భజంత్రీల మధ్య విఘ్నేశ్వరుని సాగర తీరాన తీసుకువెళ్లి నిమజ్జనం చేస్తామని ఆయన తెలిపారు,, వచ్చే ఏడాది కూడా మరింత ఉత్సాహంతో ఈ గణేష్ ఉత్సవాల నిర్వహించుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 11 రోజుల పాటు నిర్వహించిన ఈ గణేష్ ఉత్సవాలకు స్థానిక పోలీసులు ఎంతో సహకార సహకారాలు అందించారని వారి సేవలు మరువలేనివని శివశంకర్ చౌదరి తెలిపారు.

# ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం..

**- వేడుకల్లో పాల్గొన్న హైదరాబాద్ జిల్లా టీజీవో అధ్యక్షుడు ఎంబి. కృష్ణయాదవ్**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 05:**
ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజున కాలేజీ యాజమాన్యం, విద్యార్థులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు అధ్యాపకుల సమక్షంలో ప్రధాన ఆచార్యులు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.రాజేంద్ర కుమార్ నేతృత్వంలో అధ్యాపకులను విద్యార్థులు సత్కరించారూ. ఇట్టి వేడుకల్లో హైదరాబాద్ జిల్లా తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.బి.కృష్ణ యాదవ్ పాల్గొని తను కూడా ఐటిఐ లో శిక్షణ అధికారిగా లో టీచింగ్ వ్యవస్థలో విద్యార్థులకు సేవలు అందిస్తున్నానని తెలియజేస్తూ, డిగ్రీ కాలేజ్ స్టూడెంట్స్ కూడా స్కిల్ టెక్నాలజీ మరియు అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులను నేర్చుకుంటే పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని తెలియజేశారు ఉండాలని కోరుతూ, సాండ్విచ్ కోర్సులో కూడా వారు ప్రావీణ్యం కలిగి ఉండాలని, రేపటి పౌరులను తీర్చిదిద్దే ఘనత అధ్యాపక ఉపాధ్యాయులకే ఉంటుందని వారు పేర్కొన్నారు. డిగ్రీ కాలేజ్ అధ్యాప బృందము, విద్యార్థులు ప్రిన్సిపాల్ గారిని విశిష్ట అతిథి ఎం.బి.కృష్ణ యాదవ్ గారిని శాలువా పుష్పగుచ్చములతో సన్మానించారు. ఇట్టి సన్మాన కార్యక్రమంలో జిల్లా టీజీవో హైదరాబాద్ జిల్లా జాయింట్ సెక్రటరీ డాక్టర్ క్రొత్త విద్యాసాగర్, అకాడమిక్ కోఆర్డినేటర్ వినాయక కుమార్, డా.గిరిధర్, ఫిజికల్ డైరెక్టర్ మల్లేష్ మరియు ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# విక్టోరియా మెమోరియల్ హెూం లో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

**- ముఖ్యమంత్రికి బాలల హక్కుల సంక్షేమ సంఘం విజ్ఞప్తి**

**- బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్,**





**రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 05:**
సరూర్ నగర్ మండలంలో కొత్తపేట లో ఉన్న విక్టోరియా మెమోరియల్ హెూం(వి.యం. హెూం)లో అనేక ఏళ్లుగా తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలు పదవతరగతి వరకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చదువుతున్నారు. ఐతే పదవతరగతి పూర్తి అయిన తర్వాత హెూం నుంచి అర్ధాంతరంగా వీరిని బయటకు పంపడంతో ఈ అనాథ పిల్లలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వీళ్లకు అమ్మా నాన్న, నా అనే వారు ఎవరూ లేకపోవడంతో బయట ఉండి తమ చదువులు కొనసాగించలేక పోతున్నారు. ఇక్కడ ఇంటర్ కళాశాల లేకపోవడం వలన పదవ తరగతి తర్వాత చదువులు మధ్యలో ఆపేసి బాల కార్మికులుగా మారడం జరుగుతుంది. వీరి ఆలనాపాలనా చూసే వారు లేకపోవడంతో వీరు రోడ్డున పడే పరిస్థితులు ఏర్పడచున్నవి. ఈ పిల్లలు ఇక్కడ పదవ తరగతి చదివిన తర్వాత పై చదువులు చదవడానికి అవకాశం లేకుండా ఉంది. పదవ తరగతి తర్వాత వీరికి వసతి కూడా ఉండదు. కావున పదవ తరగతి చదివిన తర్వాత పై చదువులు చదవడానికి విఎంహెూం లో హాస్టల్ తో కూడిన ఇంటర్ మరియు డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలు ఏర్పాటు చేయాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం కోరుతున్నది. విశాలమైన మైదానము కలిగిన చారిత్రక ప్రదేశం ఇది. ఇంటర్, డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలు ప్రారంభించుటకు ఇక్కడ అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్నది. భవనాలు నిర్మించుటకు కూడా సరిపోను స్థలము ఉన్నది. ఈ విక్టోరియా మెమోరియల్ హెూమ్ లో చదువుచున్న ఈ అనాథ పిల్లలు పదవ తరగతి తర్వాత బాల కార్మికులుగా మారకుండా తమ పై చదువులు కొనసాగించుటకు ఇంటర్, డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలు ఏర్పాటు చేసి, వృత్తి విద్యా కోర్సులు కూడా ప్రారంభించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకపోవాలని కోరుతూ ప్రొ కోదండరాం ని మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు కాంగ్రెస్ నేత మధుయాస్కీ గారలని కలిసి బాలల హక్కుల సంక్షేమ సంఘం (బిహెచ్ఎస్ఎస్) పక్షాన విజ్ఞప్తి చేయడం జరిగింది.

# బీసీ కమిషనర్ కార్యాలయ ముట్టడి వాయిదా...

### చిన్నారి ముదిరాజుల చిట్టి గణేశా నిమజ్జనంలో పాల్గొన్న కోట్ల పుష్పలత ముదిరాజ్





**రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 05:**
ఈనెల ఆరవ తేదీన శనివారం రోజుల తలపెట్టిన బీసీ కమిషనర్ ముట్టడి కార్యక్రమం వాయిదా వేస్తున్నట్లు నేతలు తెలిపారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ముట్టడి కార్యక్రమాన్ని పోస్ట్ పోన్ చేయడం జరిగిందని తెలిపారు. గురువారం రోజున 4 న చిన్నారి ముదిరాజుల చిట్టి గణేశా నిమజ్జనంలో పాల్గొన్న శ్రీ చండి ముదిరాజ్, మచ్చకార సంఘం అధ్యక్షురాలు కోట్ల పుష్పలత ముదిరాజ్ మన తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు చదివిన గ్రామం, ప్రొఫెసర్ హరగోపాల్ రావు చదివిన గ్రామం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న హైస్కూల్ ఉన్నటువంటి గ్రామం ఇంకా ఇప్పటివరకు కూడా గ్రామంగానే ఉన్నాయి. రీసెంట్ గా ముఖ్యమంత్రి సందర్శించిన గ్రామం మొగిలిగిద్ద యనముల రేవంత్ రెడ్డి రెండవ సీఎం అయినటువంటి ముఖ్యమంత్రి వెంటనే మొగిలిగిద్ద గ్రామాన్ని మండలంగా ప్రకటించాలి. ముదిరాజుల చిరకాల వాంఛ అయినటువంటి బీసీ డీ నుండి బీసీ ఏ లోకి మార్చి రిజర్వేషన్ కల్పించాలి. కాంగ్రెస్ కామారెడ్డి లో చేసిన వాగ్దానం మర్చిపోకుండా వెంటనే బిసి.ఏ ఇంప్లిమెంట్ చేయాలి. శనివారం ఆరవ తేదీన బీసీ కమిషనర్ ముట్టడి కార్యక్రమాన్ని కొన్ని అనివార్య కారణాలవల్ల అలాగే గణేష్ నిమజ్జనం సందర్భంగా వాయిదా వేసిన విషయాన్ని గమనించాలని కోరారు. త్వరలో బీసీ కమిషనర్ కార్యాలయం ముట్టడి తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

## దాద్ పల్లి గ్రామంలో గణేషుని నిమజ్జనంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మంచాల వెలుతురు సెప్టెంబర్ 5:**
మంచాల మండలం గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దాద్ పల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ ని నిమజ్జన కార్యక్రమం గురువారం రాత్రి జరిగింది ఈకార్యక్రమంలో దాధ్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్నికి ప్రత్యేక పూజలుచేసి అనంతరం నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువజన నాయకుడు పాలకూర శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నర్సింగ్ వెంకటరమణగౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శేఖర్, గ్రామపెద్దలు మింగు శ్రీనివాస్ అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులుపాల్గొన్నారు

## జిఎస్టీ తగ్గింపుపై సంతోషం వ్యక్తం చేస్తున్న వివిధ రంగాల వ్యాపారస్తులు

**- ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు**

**- బిజెపి మంచాల మండలం అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్**



**మంచాల వెలుతురు సెప్టెంబర్ 5:**
మంచాల మండలం కేంద్రంలోదబిజెపి మంచాల మండలం అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ దేశంలోని అన్నిరంగాల ప్రజలకు ప్రభుత్వం ద్వారా సమున్నతస్థాన కల్పించడమే భారతీయ జనత పార్టీ లక్ష్యమని ప్రజలకు వ్యాపారస్తులకు అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ మోడీ ప్రభుత్వంముందుకు దూసుకు పోతుందని అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ రైతులు వాడే వివిధ ఎరువులపై వ్యవసాయ పనిముట్లపై ప్రజలు వాడే ధీర్ఘకాలిక వ్యాధుల మందులపై క్లాత్ స్టోర్స్,ని త్యావసరాల వస్తువులపై జిఎస్టి తగ్గింపుపై వివిధ రంగాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ భారత ప్రధాని నరేంద్ర మోడీకి వివిధ రంగాల వ్యాపారస్తులు అభినందనలు తెలుపుతున్నారు అన్నారు

## మహాగణపతి ప్రత్యేక పూజల్లో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు...

**కూకట్ పల్లి సెప్టెంబర్ 5 వెలుతురు:**



శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని వెంకటేశ్వర్ నగర్ 34 బ్లాక్ విఘ్నగణేష్ యూత్ అసోసియేషన్ వినాయక మండపం లో స్థానికులతో కలసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తాటిపాముల గ్రామంలో గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తిరుమలగిరి ఎస్ఐ వెంకటేశ్వర్లు,



**తాటిపాముల వెలుతురు సెప్టెంబర్ 05:**



గణేష్ నవ రాత్రుల సందర్భంగా తాటిపాముల గ్రామంలో చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినా గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తిరుమల గిరి ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే విగ్నేశ్వరుడీ ఆశీస్సులతో తాటిపాముల గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు ఆయుర్ ఆరోగ్యాలతో మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో కోలా రమేష్ గౌడ్ తాటిపాముల గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ యాదవ్ రాతిపాముల టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోటగిరి నరేష్ గౌడ్ మాజీ ఎంపీటీసీ పాల బిందెల లక్ష్మయ్య గారు వినాయక మండప నిర్వాహకులు అసోసియేషన్ సభ్యులు అధ్యక్షుడు రేగుల అనిల్ ఉపాధ్యక్షుడు కారు పోతుల మధు కార్యదర్శి రాంపల్లి నవీన్ బిసు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## విభిన్న 400 పాత్రల చిత్రాలు, మరియు దేశ విదేశాల నాణెములు, నోట్లు, స్టాంపుల ప్రదర్శన

- డాక్టర్. పెండెం కృష్ణ కుమార్

**సూర్యాపేట వెలుతురు సెప్టెంబర్ 05:**



గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్,400 పాత్రలు నటుడు, విభిన్న పాత్రాభినయ కళాకారులు, రచయిత, పర్యావరణ వేత్త డా,, పెండెం కృష్ణ కుమార్ తను నటించిన 400 పాత్రల చిత్రపటాలు ,194 ప్రపంచ దేశాల నాణెములు నోట్లు, ఇండియన్ కాయిన్స్, మరియు 4000 వేల స్టాంపులు ఉచిత ప్రదర్శన తేదీ 8.8.2025 సోమవారం పద్మశాలి భవన్ , పి ఎస్ ఆర్ సెంటర్ నందు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కలదు. ఈ అవకాశం ను వినియోగించవలసిందిగా కోరారు. మరియు 8. 9. 2025 సాయంత్రం 7 గంటల నుండి సూర్యాపేట, నల్గొండ యాదాద్రి జిల్లాలో ఉత్తమ సేవలందించిన టీచర్లను బెస్ట్ టీచర్ అవార్డ్స్ ఇచ్చి సత్కరించబడుతుంది. కావున ఈ కార్యక్రమమునకు సభ్యులు హాజరు కావలసిందిగా కోరుచున్నాము.

## కోదండరాంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గ్యార నర్సింహా



**వెలుతురు, కల్వకుర్తి సెప్టెంబర్ 05 :**

టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం జన్మదినం సందర్భంగా మాజీ సర్పంచ్, టీపీసీసీ ఎస్సీ సెల్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గ్యార నర్సింహా శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యా లయంలో గ్యార నర్సింహా ఆధ్వర్యంలో ఏటేల్లి శేఖర్ యాదవ్, టీజేఎస్ విద్యార్థి విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దిలీ ప్ లతో కలిసి కోదండరాంకు శాలువా పూలబొకే అందజేసి పుట్టిన రోజు శుభా కాంక్షలు తెలిపారు.

## శివన్నగూడెంలో అన్నదానానికి దాతగా నిలిచిన మర్రిగూడెం మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్



**మర్రిగూడ వెలుతురు సెప్టెంబర్ 05:**



నల్లగొండ జిల్లా, మర్రిగూడ మండలం, శివన్నగూడెం గ్రామం లో శ్రీ వినాయక ఉద్యోగ కమిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంది రానగర్ కాలనీలో నిర్వ హించిన అన్నదాన కార్యక్రమం లో, మర్రి గూడ మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్ అన్నదానం దాతగా నిలిచి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత రాజుగౌడ్ మాట్లాడుతూ "వినాయకుడి పండుగ చిన్నారులకు, యువతకు, పెద్దలకు, భక్తులకు ఎంతో ఆనందాన్ని, ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగించడమే కాకుండా ధైర్యాన్ని, భక్తి మార్గాన్ని చూపిస్తుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివన్నగూడెం మాజీ సర్పంచ్ సబితా యాదగిరి రెడ్డి, సిద్ధగోని వెంకటేష్ గౌడ్, మర్రిగూడ ఆంధ్రప్రభ రిపోర్టర్ కొంపెల్లి నాగరాజ్, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు భారీగా పాల్గొని అన్నదానాన్ని విజయవంతం చేశారు.

# మహాత్మా గాంధీ జాతీయ సేవా అవార్డు 2025 కి ఎంపికైన బత్తుల గణేష్

**- ఆర్టీఐ ఫోరం కార్యక్రమాల ద్వారా ఎంపిక**

**- అవార్డు ప్రకటించిన జీవన్ జాగృతి సేవ సంస్థ -ఇండియా**

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 05**

మండలంలోని కొత్తగూడెం (లక్ష్మాపురం) గ్రామానికి చెందిన బత్తుల గణేష్ ఆర్టీఐ ఫోరం ఫౌండర్ మరియు చైర్మన్ గా పలు కార్యక్రమంలో పాల్గొంటూ, మహాత్మా గాంధీ జాతీయ సేవా అవార్డు 2025 అవార్డుకి ఎంపికైనట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. దేశ వ్యాప్తంగా జీవన్ జాగృతి సేవా సంస్థ-ఇండియా వారు అవార్డుల ప్రధానోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా విశిష్ఠ సేవా పురస్కారాలు -2025 నామినేషన్లో సమాచార హక్కు చట్టం-2005 పై తెలంగాణ రాష్ట్రంలో సామాజిక సంక్షేమం, పారదర్శకత మరియు సహజ



సాధికారత పట్ల అత్యుత్తమ అంకితభావం మరియు విలువైన సహకరాలకు గుర్తింపుగా, ఆర్టీఐ ఫోరం వ్యవస్థాపకులు మరియు అధ్యక్షుడుగా అవినీతి పై పోరాడుతూ, చట్టం అమలు కోసం, పౌరుల హక్కులను సమర్పించి, జవాబుదారీతనం ప్రోత్సహించి, చురుకైన పౌర భాగస్వామ్యం ప్రేరేపించి, అవగాహన వ్యాప్తి చేయడంలో, సంస్థలకు మద్దతు ఇవ్వడంలో, న్యాయం కోసం పని చేయడంలో, అవిశ్రాంత కృషికి నిజమైన నాయకత్వం, బాధ్యత, నిజాయితీ, సమగ్రత, దృఢ సంకల్పంతో సేవలు అందించినందుకు గాను మహాత్మా గాంధీ జాతీయ సేవా అవార్డు-2025 అవార్డుకి ఎంపిక చేసినట్లు సంస్థ ఫౌండర్ మరియు డైరెక్టర్ ప్రదీప్ కుమార్ శర్మ సమాచారం అందజేసినట్లు తెలిపారు. ఈ అవార్డును ఈ నెల 25 వ తేదీన ఢిల్లీలో జరిగే అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో అందుకోనున్నట్లు గణేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 05**

మండలంలో రామన్నపేట బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారతదేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య పాల్గొని వారు మాట్లాడుతూ ఈ దేశంలో పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికే బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుంది. అని ఇందులో భాగంగానే జీఎస్టీ లో గతంలో నాలుగు స్లాబులుగా 5% 12% 18% 28% ఉన్న జీఎస్టీ ని 5% 18% రెండు స్లాబుల్గా మార్చి మధ్యతరగతి ప్రజానీకానికి ఎంతో మేలు చేయడం జరిగింది. ఈ సంస్కరణ చేయడం వల్ల నిత్యవసర వస్తువులు ధరలు చాలా మేర తగ్గడం జరుగుతుంది. దేశ ప్రజలకు ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం నాడు చెప్పిన విధంగా నరేంద్ర మోడీ ఈ దేశ ప్రజలకి దీపావళి కానుక ఉండబోతుంది. అని చెప్పేసి చెప్పడం జరిగింది. చెప్పిన విధంగానే జిఎస్టి రేట్లను తగ్గించి దేశ ప్రజలకి దీపావళి కంటే ముందుగానే ఈనెల 22 నుంచే నూతనంగా మార్చినటువంటి జీఎస్టీ రేట్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల కోసం చిత్త శుద్ధితో పనిచేస్తున్న



ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వమే అని చెప్పడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమాలు ప్రతి ఊరిలో ప్రతి బూతులలో నిర్వహించాల్సిందిగా, కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తాటిపాము శివకృష్ణ. స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్, మండల కార్యదర్శి రేపాక లింగస్వామి, బిజెపి సీనియర్ నాయకులు గోపగోని ధర్మరాజు, బెల్లి లింగస్వామి, ముగ్గు నరసింహ, ఏనూతుల సురేష్, కైరంకొండ సంతోష్, సురేష్, సుధీర్, బాత్క సైదులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మిర్యాలగూడ నియోజకవర్గంలో గణేష్ నిమజ్జనంలో అపశృతి జరగడం చాలా బాధాకరం.

**- వారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి.**

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**

**మిర్యాలగూడ వెలుతురు సెప్టెంబర్ 05:**

మాడుగులపల్లి మండలం ఆగమోత్కూర్ గ్రామానికి చెందిన పున్న సాంబయ్య అతని కుమారుడు పున్న శివ సాయి వినాయకుడి నిమజ్జనానికి వేములపల్లి మండల కేంద్రంలోని సాగర్ ఎడమ కాలువకు వెళ్లి కాలువలో స్నానం కోసం దిగే ప్రయత్నంలో కాలుజారి తండ్రి సాంబయ్య నీటిలో పడిపోవడంతో అతడిని రక్షించే క్రమంలో అతని కుమారుడు కూడా నీటి ప్రవాహ ఉధృతికి ఇద్దరు కొట్టుకుపోవడం జరిగిందని,ఇది చాలా బాధాకరమైన సంఘటన అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని లింగంగౌడ్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పవిత్ర అవార్డు స్వీకరణ

**- రాష్ట్రపతి చేతుల మీదిగా అందుకున్న టీచర్**

**సూర్యాపేట,సెప్టెంబర్5( వెలుతురు):**

సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయాలజీ ఉపాధ్యాయురాలు మారం పవిత్ర జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన విషయం తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను దేశ వ్యాప్తంగా 44 మంది ఎంపికవగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక ఉపాధ్యాయురాలు మారం పవిత్ర. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆమె అవార్డు స్వీకరించారు. అమెరికా వంటి పాశ్చాత్య దేశాల్లో విద్యా విధానం ఎలా ఉందో విద్యార్థులకు స్పష్టంగా అర్థమయ్యేలా చేసేందుకు 'విద్యా వారధి' కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారు. 'విద్యా వారధి' లో స్కూల్ పిల్లలు అమెరికాలోని విద్యార్థులతో ప్రతి అదివారం సాయంత్రం 7 గంటలకు జూమ్ ద్వారా ఇంటరాక్ట్ అవుతారు. అమెరికాలో విద్యా బోధన తీరు, పదో తరగతి, ఇంటర్మీడియట్ తర్వాత ఎటు-వంటి ప్రవేశ పరీక్షలు ఉంటాయి మొదలైన విషయాలను అక్కడి విద్యార్థులతో మాట్లాడి తెలుసుకుంటారు. జీవశాస్త్రంలో ఆమె బోధన వినూత్నంగా ఉంటు-ందని విద్యార్థులు తెలిపారు. ప్రతి పాఠ్యాంశాన్నీ విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు- వివరిస్తారు. ప్రయోగాల్లో సాంకేతికతను వినియోగిస్తారు. విద్యార్థులు శ్రద్ధగా వినడంతో పాటు- ప్రయోగాలు చేసేందుకు ఇష్టపడుతుంటారు. 2019లో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు. 2021లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు. టె-క్ మహీంద్ర సైన్స్ అండ్ -టె-క్నాలజీ విభాగం నిర్వహించిన సైన్స్



ఉపాధ్యాయ పోటీల్లో ట్రాన్స్‌ఫార్మింగ్ అవార్డు. 2023లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా సారాబాయి టీ-చర్ సైంటిస్ట్ నేషనల్ అవార్డును జమ్మూ కశ్మీర్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రవిశంకర్ చేతుల మీదుగా అందుకున్నారు. 2023-24లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు పొందారు. ప్రస్తుతం 2025లో జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం తడకమళ్ల గ్రామానికి చెందిన మారం పవిత్ర పదో తరగతి వరకు వేములపల్లి, తడకమళ్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదివారు. ఇంటర్, డిగ్రీ మిర్యాలగూడలోని ప్రైవేట్ కళాశాలలో చదివారు. చివ్వెంల మండలం గుంపుల తిరుమలగిరికి చెందిన టీ-చర్ నాతాల మన్మథరెడ్డితో ఆమెకు వివాహమైంది. భర్త ప్రోత్సాహంతో బీఈడీ, డీఈడీ పూర్తి చేసి 2008 డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించారు. 2009లో మొదటగా ఆత్మకూర్(ఎస్) మండలం రామన్నగూడెం యూపీఎస్ లో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా విధులు చేపట్టారు. 2012 నుంచి 2015 వరకు గోరెంట్ల జడ్పీహెచ్, ఆ తర్వాత గడ్డిపల్లి జడ్పీహెచ్‌లో, ప్రస్తుతం పెన్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న డాక్టర్ రమేశ్

**హైదరాబాద్,సెప్టెంబర్5( వెలుతురు):**

నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ-కెమిస్ట్రీ విభాగం సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దోమల రమేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి డా.యోగితా రాణా, ఎంజీయూ వీసీ ప్రొ. ఖాజా అల్తాఫ్ హుస్సేన్ చేతుల మీదుగా ఆయన అవార్డును స్వీకరించారు. దీంతో ఆయనకు కుటు-ంబ సభ్యులు, ఎంజీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆకుల రవి, సీఓఈ డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డి, స్పోర్ట్స్ బోర్డు డైరెక్టర్ డా.హరీశ్ కుమార్‌తో పాటు- పలువురు అభినందనలు తెలిపారు.

## రామన్నపేట పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు

**- డి.నాగరాజు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు**



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 05:**

పిర్యాదు అయిన రామన్నపేట గ్రామానికి చెందినా బరిగేల గోపాల్ తండ్రి లింగయ్య అను అతను తన భార్య అయిన విజయ, వయస్సు 28 సంవత్సరాలు ను నాలుగు సంవత్సరాల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. తేది 03.09.2025 రోజు ఉదయం 09.00 గంటల సమయం లో తన ఇంటి నుండి ఎవరికీ చెప్పకుండా బయలుదేరి వెళ్ళినది. తిరిగి ఈ రోజు వరకు రాక పోవడం తో మరియు తన మొబైల్ ఫోన్ స్విచ్ అఫ్ చేసి ఉండటం తో పిర్యాది భార్య గురించి బందువుల దగ్గర మరియు చుట్టుపక్కల వెతికినా కూడా జాడ తెలియరాలేదని పిర్యాదు రాగ కేసు నమూదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాము.

## కారు డి వ్యక్తి మృతి

**- రామన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ డి. నాగరాజు**

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 05:**



పిర్యాదు అయిన వెల్లంకి గ్రామానికి చెందినా నకిరేకంటి అవంతి భర్త అయిన నకిరేకంటి మహేశ్వర్ వయస్సు 45 సంవత్సరాలు, వృత్తి రిత్య ఫోటో గ్రాఫర్ గా పనిచేస్తున్నాడు. అతనికి ఒక కూతురు మరియు ఒక కొడుకు సంతానం కలరు. తేది 04.09.2025 రోజు ఉదయం అందజ 09.30 గంటల సమయం లో తన వృత్తి పని గురించి రామన్నపేట కు తన స్కూటి TS 30 J 9625 పై వెళ్ళు తుండగా మార్గ మధ్యలో సిరిపురం దాటినా తరువాత పామాయిల్ తోట దగ్గర నుండి వెళ్ళు తుండగా అందజ 10.00 గంటల సమయంలో పిర్యాది నడుపుతున్న స్కూటిని వెనుక నుండి వస్తున్న కారు No.TS 08 GF 3390 (మారుతి షిఫ్ట్) గల దాని డ్రైవర్ అజాగ్రత్తగా మరియు అతివేగంగా నడపడుపుతు డి కొట్టగా పిర్యాది భర్త మహేశ్వర్ అక్కడే రోడ్డు పై పడి పోవడం తో తలకు తీవ్ర గాయం అయి అక్కడ పడి ఉండగా వెనుకాలే వస్తున్న దేవరకొండ రాఘవేంద్ర చారి ప్రమాద దృశ్యాని చూసి వెంటనే 108 కు ఫోన్ చేసి మరియు పిర్యాది కి విషయం తెలియపరుచగా వెంటనే మహేశ్వర్ ను అంబులెన్సు లో రామన్నపేట కు తీసుకోని రాగ అక్కిడి నుండి వివిధ హాస్పిటల్ లో చికిత్స చేపించుకుంటూ నిమ్స్ హాస్పిటల్ కు తీసుకోని వెళ్ళగా అక్కడ చికిత్స పొందుతూ తేదీ 04.09.2025 రోజు రాత్రి 07.33 నిమిషాలకు చనిపోయినాడు అని డ్యూటీ డాక్టర్ నిర్ధారించినారు ఈ విషయంలో కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము

## మరల మరల పుట్టాలి ఈ మట్టి పైన

సీ॥
మరుజన్మ కూడ ఈ మహిలోనె పుట్టంగ విన్నవించితి స్వామి, వేడ్క తీర్చు
ఇదియేమి కోరిక?
ఏలిట్లు కోరావు?
అని సందియ పడకు అచ్యుతాఖ్య తల్లి లాలన గాని తండ్రి పాలనగాని ఎరుగని స్వర్గమ్ము ఏలనయ్య సుర త్రాగకున్న అసురు లని బిల్తురా?
ఇదియేమి చోద్యమో!
ఎరుక పడదు
కనురెప్పలార్పక కళ్లు ఏమైపోవు?
నిదురెట్లు పోదును?
నీరజాక్ష!
సురకన్నియల్సేయు భాసుర నృత్యాలు పృథివిపై సేసెడి అతివలుండ్రి దనుజుల్తో అనుదినం అని ఏల సేయాలి?
పరమ యోగుల తపోభంగమేల?
తే.గీ॥
కొరతలన్నవి లేవు ఈ ధరణియందుదఎంత ఎవ్వారి కివ్వాలొ ఈశుడిచ్చె, బ్రహ్మకల్పనా చాతురీ పాటవమ్ము చంద్రజ్యోత్స్నయై విరిసెను ధాత్రియంత వన్నె చిన్నెల చిందించు చిన్ని భువిని ఎన్నొ చూడాల్సి యున్నవి కన్నులార ఊపిరున్నంత వరకు ఈ ఉర్విమీద తనివి తీరంగ పరికింతు మనసు తెరచి అందుకోసమే అర్థిస్తి అంబుజాక్ష మరల ఈ మట్టి పుట్టంగ వరమునిమ్ము



రచన: డా॥ కొర్లగుంట సాయి ప్రసాద్

## ఐక్యత, దైవభక్తి సమ్మేళనమే గణేష్ నవరాత్రి ఉత్సవాలు..

- సురభి రమేష్ రావు...



**కూకట్ పల్లి సెప్టెంబర్ 5 వెలుతురు:**
ఐక్యత, దైవభక్తి సమ్మేళనమే గణేష్ నవరాత్రి ఉత్సవాలు అని జనని రెసిడెన్స్ అధ్యక్షుడు, ఆదిత్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సురభి రమేష్ రావు అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ లోని జననీ రెసిడెన్స్ అపార్ట్మెంట్ లో ఏర్పాటుచేసిన లంబోదరున్ని వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణనాథుని సన్నిధిలో సుమారు 30 మంది చిన్నారులను, 10 మంది అతిథులను శాలువాతో సత్కరించి మొమెంటో అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ రావు మాట్లాడుతూ చిన్నారుల్లో ఐక్యత, దైవభక్తి పెంపొందించడం తోపాటు పిల్లలకు చదువులతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను నేర్పాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, అపార్ట్మెంట్ వాసులు, గణేష్ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...



**కూకట్ పల్లి సెప్టెంబర్ 5 వెలుతురు:**
వినాయక చవితి సంధర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ 2వ ఫేస్ లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో, హనుమాన్ నగర్ కాలనీలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను ఆయన శుక్రవారం సందర్శించి గణేష్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వినాయక కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించి వారి చేతులమీదుగా భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు, మహిళలు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్‌గా ఉన్న నాకు రాజకీయ భిక్ష

**- చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన అనిత**

**అమరావతి,సెప్టెంబర్5( వెలుతురు):**
ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు మారుపేరని.. తనకు మార్గదర్శకుడని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవంతో ఎంతో మంది ముఖ్యమంత్రులను, మంత్రులను, ఉన్నత స్థాయి వ్యక్తులను తయారు చేసిన ఘనత చంద్రబాబుదేనని కొనియాడారు. ఓ సామాన్య ఉపాధ్యాయురాలిగా ఉన్న నన్ను గుర్తించి ఓ రాజకీయ నాయకురాలిగా తీర్చిదిద్ది, హోంమంత్రి స్థాయికి తెచ్చిన ఘనత చంద్రబాబుదే. అడుగడుగునా తనను ప్రోత్సహిస్తూ, ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని కలిగించిన గురువు, దైవం ముఖ్యమంత్రి చంద్రబాబుకి గురు పూజోత్సవాన్ని పురస్కరించుకొని పాదాభివందనం చేస్తున్నాను. ప్రతిక్షణం ఆయన ఆలోచనలు, ఆశయాలను ముందుకు నడిపిస్తూ వారి శిష్యురాలు అని గర్వంగా చెప్పుకునేలా చేస్తానని మాట ఇస్తున్నానని అనిత పేర్కొన్నారు.

## హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం...

**- ఉపాధ్యాయులకు ఘన సన్మానం.**

**- విద్యా వాలంటీర్లకు వేతనాలు అందజేత.**



**మేడిపల్లి వెలుతురు సెప్టెంబర్ 06:**
గురుపూరోత్సవాన్ని పునస్కరించుకొని పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 25వ డివిజన్



మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి,ప్రైమరీ,హైస్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను సన్మానించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని కొనియాడారు. అనంతరం పాఠశాలలోని విద్యా వాలంటరిలకు హరిశంకర్ రెడ్డి సొంతం నిధులతో వేతనాలను ప్రధానోపాధ్యాయులు సత్య ప్రసాద్ సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి,25వ డివిజన్ నాయకులు రవీందర్ రెడ్డి,విజయ్ కుమార్, యాదగిరి,శి వరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను తీర్చిదిద్దటంలో ఉపా ధ్యాయుల పాత్ర వెలకట్టలేనిది

**- డ్రీమ్స్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**

**- అంబర్ పేట డ్రీమ్స్ కిడ్స్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్. వేణుగోపాల్**





**వెలుతురు, హైదరాబాద్ సెప్టెంబర్ 05 :**
విద్యార్థులను తీర్చిదిద్దటంలో ఉపా ధ్యాయుల పాత్ర వెలకట్టలేరని అంబర్ పేట డ్రీమ్స్ కిడ్స్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్. వేణుగోపాల్ అన్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సంద ర్భంగా అంబర్ పేటలో డ్రీమ్స్ స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయు లుగా మారి పాఠాలు బోధించాడు. ఈ కార్యక్రమానికి వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయు లతో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవితంలో గురు వు చాలా అవసర మని, ఏమి ఆశించ కుండా విద్య నేర్చేది కేవలం ఒక్క ఉపా ధ్యాయు దేనని, గురువు గొప్పతనాన్ని గురించి విద్యార్థు లకు తెలియజేశారు. విద్యార్థులలోని ప్రతిభను వెలికితీ సి, వారి నైపుణ్యాలను పెంచి, భవిష్యత్తులో నుంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో గురు వుల పాత్ర కీలకమైనదిని అన్నారు. అనం తరం స్కూల్ ఉపాధ్యాయులను ఉత్తను ఉపా ధ్యాయురాలుగా సన్మానించి అభి నందించారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయుల వృత్తిని చేప ట్టిన విద్యార్థులకు ఉపాధ్యాయ బృందా న్ని అభినందించి, బహుమతులు అందజే శారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యా యునీలు, విద్యార్థులు తదితరులు పాల్గొ న్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచేలా కృషి చేయాలి

**- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు**



**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 05 :**
మెదక్ జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్.. నారాయణఖేడ్ ప్రాంతంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందేలా కృషి చేయాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి.. పెద్ద శంకరంపేట మండల బిజెపి పూర్వ అధ్యక్షుడు కోణం విట్టల్ కు సూచించారు.. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామ చందర్ రావును మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి.. పేట మండల పూర్వ అధ్యక్షుడు కోణం విట్టల్ లు శాలువాతో సన్మానించారు.. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు నారాయణఖేడ్ నియోజకవర్గంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సంఖ్యలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలిచేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు.. గ్రామీణ స్థాయిలో బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని వారికి సూచించారు..

## వినాయక చవితి ఉత్సవాల్లో ప్రజలతో కలిసి అన్నదానంలో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్



**అమీన్‌పూర్ వెలుతురు సెప్టెంబర్ 05:**
వినాయక చవితి వేడుకల సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాయి భగవాన్ కాలనీ, సాయి ధామమ్ అపార్ట్‌మెంట్స్ మరియు పటేల్‌గూడ గ్రామంలోని హరివిల్లు టౌన్‌షిప్‌లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించిన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గణనాథుడిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, భక్తుల కోసం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, ప్రజలతో భక్తి సాన్నిహిత్యం పంచుకున్నారు. అనంతరం నిర్వాహకులు సుధాని ఘనంగా సన్మానించారు.



## మహమ్మద్ ప్రవక్త బోధనలు శాంతి, సామరస్యాలను పాటించాలి...

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి సెప్టెంబర్ 5 వెలుతురు:**
మహమ్మద్ ప్రవక్త బోధించిన ప్రేమ, సహనం, శాంతి, సామరస్యాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు మిలాద్-ఉన-నబీ పర్వదినం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఈద్గాలో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకటేష్ గౌడ్ హాజరై ముస్లిం సోదరులందరికి మిలాద్-ఉన-నబీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రషీద్, కైసర్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, రాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని కృపతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి..

**- బిఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు..**



**కూకట్ పల్లి సెప్టెంబర్ 5 వెలుతురు:**
విగ్నేశ్వరుని కృపతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. వినాయక నవరాత్రుల సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇందిరా హిల్స్ లో బిఆర్ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి కళ్యాణ్ ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన గణేష్ మండపాన్ని శుక్రవారం ఆయన సందర్శించి గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి కేశవ, రాములు గౌడ్, రమేష్, శ్రీకాంత్, సాయి, సురేష్, శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆయా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## దంతాలు శుభ్రంగా ఉంచుకుంటే రోగాలు మాయం

- ముత్యం వెంకన్న గౌడ్



**కూకట్ పల్లి సెప్టెంబర్ 5 వెలుతురు:**
దంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యం నిలకడగా ఉంటుందని ఎలక్ట్రిసిటీ బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్ అన్నారు. భాగ్యనగర్ కాలనీలో ఇటీవల ప్రారంభమైన వీ రూట్ డెంటల్ క్లినిక్ ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వెంకన్న గౌడ్ మాట్లాడుతూ నోటి పరిశుభ్రతను పట్టించుకోకపోవడంతో పొట్ట, ఆరోగ్యానికి ఎంతో ప్రమాదకరమని ఆయన అన్నారు. నోరు బాగుంటే జబ్బులు దూరమవుతాయని పేర్కొన్నారు. దంత సమస్యలతో క్లినిక్ కు వచ్చే ప్రతి ఒక్కరికి సరసమైన ధరలకు చికిత్సలు నిర్వహించాలని క్లినిక్ నిర్వాహకురాలు స్రవంతికి తెలిపారు. కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యనిర్వక అధ్యక్షుడు బ్రహ్మేంద్రరావు, విష్ణుమూర్తి, రాష్ట్ర బీసీ సంఘం నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, పులి మోహన్, కృష్ణ, నామాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గు : గుణపాఠాలు, పాఠాలు నేర్పించువారు.
రు : రుషినల్ కృషివలుడు
వు: ఉపిరి ఉన్నంతవరకు నిత్య విద్యార్థి
సమయపాలన, క్రమశిక్షణ గురువుకు రెండు కళ్ళు, రైతు నుండి దేశ రక్షకుని వరకు అటెండర్ నుండి ఐఏయస్ వరకు సర్పంచ్ నుండి ప్రదానమంత్రి వరకు పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలు, సమాజికవేత్తలు కులం, మతం, ప్రాంతం, వర్షం, లింగబేదం లేకుండా అందంకి సమానంగా బోదించువారు గురువుకు అవార్డులు, రివార్డులు, పురస్కారాలు సంతోషాన్నిచ్చేవి కావు. విద్యార్థులు ప్రయోజకులు అయినప్పుడు మాత్రమే గురువుకు మనస్సు సంతోష పడుతుంది.



రచన: డి. అంబేద్కర్
యచ్.సి.యు

# ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు, దేశానికి పట్టుకొమ్మలు లాంటివారు

- కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..
- పాల్గొన్న మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా.. ఏ.చంద్రశేఖర్...



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 05:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవము పురస్కరించుకుని మాజీ మంత్రి డా??ఏ.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనిలోభాగంగా వివిధ ఉపాధ్యాయ సంఘాలకు సంబంధించిన సుమారు 100 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని డా??ఏ.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని చాటి చెప్పారు. సమాజంలో ఉపాధ్యాయుల ఎనలేని కృషి దాగి ఉందని కొనియాడారు. ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు, వారు దేశానికి పట్టుకొమ్మలు లాంటివారని వారు అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని ఉపాధ్యాయులు తమ వృత్తి పట్ల అంకిత భావంతో ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు, మండల అధ్యక్షులు మాక్సూద్ అహ్మద్ అహ్మద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ, కాంగ్రెస్ నాయకులు, వివిధ సంఘాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏ.చంద్రశేఖర్



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 05:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని సర్వజనిక్ ఉత్సవ కమిటీ, లింగాయత్, పద్మశాలి, ముదిరాజ్,కమిటీ ల ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక గణేష్ నిమజ్జన కార్యక్రమంలో మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా??ఏ.చంద్రశేఖర్ నియోజకవర్గం కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్నారు. కమిటీల సంఘాల ఆహ్వాన మేరకు ఆయా సంఘాల నేతలను కలుసుకుని శ్రీ గణేష్ ఆశీస్సులు అందుకొని నియోజకవర్గ ప్రజలందరికీ గణేష్ మహారాజ్ దీవెనలు ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా సర్వజనిక్ కేంద్రంగా ఏర్పాటు చేసిన నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా జరుపుకోవాలని వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, మండల అధ్యక్షులు మాక్సూద్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు, శేతకి సంగమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ, ఏ.యం.సి.డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీలు శంకర్ పాటిల్, జమీల్, కాంగ్రెస్ నాయకులు హన్మిగల్లి రాములు, ఖాజా మియా, మొయిజ్ , జయరాజ్, చిన్న, జామీల్, బర్కత్, విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుంది

- పేదప్రజల పై పన్నుల భారం తగ్గించేందుకు జీఎస్టీలో మార్పులు చేసింది



**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 05 :**
నారాయణఖేడ్ పట్టణంలో శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు సింధోల్ దశరథ్, పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పత్రి రామక్రిష్ణపాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు ద్వారా ధరలు తగ్గి ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం పేదల అభివృద్ధికి కృషి చేస్తుందని రాష్ట్రంలో కూడా రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో సగుణకర్, మాణిక్,వడ్ల సాయిందర్,పవన్, సిద్దయ్య స్వామి,నాందేవ్,వెంకట్ రెడ్డి, అరవింద్,కమ్మ సాయి, విజయ్,మోహన్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ వృత్తి గౌరవప్రదమైనది

**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 05 :**



సంగారెడ్డి జిల్లా :- టీచర్ వృత్తి అత్యంత గౌరవప్రదమైనది మంత్రి దామోదర,జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డిలు అన్నారు. శుక్రవారం టీచర్స్ డే సందర్భంగా మా ఫంక్షన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీచర్లను సన్మానించి మాట్లాడారు. సమాజ అభివృద్ధిలో,వ్యక్తిత్వ నిర్మాణంలో టీచర్ల పాత్ర గొప్పదని, సమాజంలో ఏ రంగంలో రాణించాలన్నా దానికి మూల స్తంభం టీచర్లేనని చెప్పారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్గిద్ద మండలం ఇరాక్ పల్లి స్కూల్ లో పనిచేస్తున్న గోస్కే రంజిత్ కు ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డును ప్రధానం చేశారు. విద్యార్థులను ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దేందుకు టీచర్లందరూ కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ వివిధ మండలాల టీచర్లు పాల్గొన్నారు.

# ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ ను ఆవిష్కరించిన కేంద్రమంత్రి బండి సంజయ్





**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 05:**
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్లో ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ ను ఆవిష్కరించారు. కరీంనగర్ జిల్లా ఫోటో %డిం% వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్, సలహాదారులు సొల్లు అజయ్ వర్మ ల ఆధ్వర్యంలో ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను, వివిధ అభివృద్ధి చర్యలను కేంద్ర హోం శాఖ మంత్రికి వివరించినట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ హైదరాబాద్‌లో జరగబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్‌పోలో దేశవ్యాప్తంగా ఉన్న ఫోటో, వీడియో టెక్నాలజీ కంపెనీలు, నూతన పరికరాలు, సాఫ్ట్‌వేర్లు, ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లు ప్రదర్శించబడతాయని, ఇది తెలంగాణ ఫోటోగ్రాఫర్లకు ఒక గొప్ప అవకాశమని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, ఫోటోగ్రఫీ రంగం ఆధునిక టెక్నాలజీతో ముందుకు వెళ్తోందని, ఫోటోగ్రాఫర్లకు అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు.. అలాగే ఈ ఎక్స్‌పో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవీందర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తుమ్మ చందు , జిల్లా కోశాధికారి బొంగోని మధుసూదన్ ,జాయింట్ సెక్రెటరీ ఎండి కాజా ,నిషానికశంకర్ ,బొల్లం శ్రీకాంత్ ,బైరి శేఖర్, సాగర్, రాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఎన్.ఆనంద్, ఈ. సిద్దేశ్వరి లకు ఘన సన్మానం

సన్మానించి జ్ఞాపికలను అందజేసిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య...

- పాల్గొన్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి...



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 05:**
పాఠశాల లో విద్యార్థులకు వినూత్న పద్ధతిలో బోధిస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తమ అవార్డు ను



ప్రకటించారు. దీనిలోభాగంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన మొగుడం పల్లి మండలంలోని ఎంపీపీఎస్ పర్వతాపూర్ ఉపాధ్యాయులు ఎన్. ఆనంద్, జహీరాబాద్ పట్టణంలోని ఎంపియూపిఎస్ నం. 1 పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఈ. సిద్దేశ్వరి లను శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయు లను కలెక్టర్ ప్రావిణ్య ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించి సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య తోపాటు ఎమ్మెల్సీ అంజిరెడ్డి, విద్యాధికారి వెంకటేశ్వర్లు, పిఆర్టీయూ టీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభు, జిల్లా గౌరవ అధ్యక్షులు డా. తులసి రామ్ రాథోడ్, పిఆర్టీయూ టీఎస్ మొగుడం పల్లి అధ్యక్షులు అర్జున్ చవ్హాన్, పిఆర్టీయూ టీఎస్ జహీరాబాద్ రూరల్ అధ్యక్షులు బాగయ్య, ప్రధాన కార్యదర్శి అశోక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వరలు, విఠల్, రాష్ట్ర కార్యదర్శి స్వామి దాస్,హన్మంత్ పవార్, మోహన్, ఉపాధ్యాయులు వీరేశం, సూర్యకళ, మిన్హాజ్ నజీమా తదితరులు పాల్గొన్నారు.

# గణేశ నవరాత్రి వేడుకలు సమాజంలో ఐక్యత, స్నేహభావాలను పెంపొందించే వేదికలు...!

- ఎమ్మెల్యే మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్...

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 05:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో విగ్నేశ్వరుల నిమజ్జన కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని భవాని మందిర్ చౌరస్తా వద్ద సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కమిటీ ఆహ్వానం మేరకు జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీ వారు ఎమ్మెల్యే మాణిక్ రావుని, చైర్మన్ లను, బిఆర్ఎస్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివ కుమార్ మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి, శ్రేయస్సు కలగాలని



కోరుకున్నారు. గణేశ నవరాత్రి వేడుకలు సాంప్రదాయాలకు ప్రతీకగా, సమాజంలో ఐక్యత, స్నేహభావాలను పెంపొందించే వేదికలని పేర్కొన్నారు. అనంతరం నాయకులతో కలిసి వివిధ సంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న వారికి, చిన్నారులకు జ్ఞాపకాలను అందజేశారు , భక్తులకు ప్రసాదాన్ని పంచుతూ , వివిధ కుల సంఘాలు ప్రసాద పంపిణీ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్, మాజీ ఆలయ చైర్మన్ నరసింహ గౌడ్,పట్టణ యూత్ అధ్యక్షులు కల్లెం రవి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, మాజీ సర్పంచ్ ప్రభు పటేల్, నాయకులు వెంకట్ రెడ్డి, బరూర్ దత్తాత్రి, ఇబ్రహీం, సంజీవ్ పవార్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పూజారులకు శిక్షణ

**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 05 :**
నారాయణఖేడ్ పట్టణంలో ధర్మజాగరణ విభాగము గ్రామ దేవాలయాల అర్చక పరిషత్ తెలంగాణ ఆధ్వర్యంలో కొత్త పూజారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు బాధ్యులు తెలిపారు.ఇట్టి శిక్షణ కార్యక్రమాన్ని ఈనెల 7వ తారీకు నుండి 14 వ తారీకు వరకు మెదక్ జిల్లాలోని రామాయంపేట శ్రీ వివేకానంద ఆవాస విద్యాలయంలో ఉంటుందని ధర్మ జాగరణ నారాయణఖేడ్ సభ్యులు నక్క నర్సింలు తెలిపారు. ఈ ఏడు రోజుల కార్యక్రమంలో 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల కలవారు పాల్గొనవచ్చని చెప్పారు. హిందూ సనాతన ధర్మాన్ని కాపాడుతూ మన గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లో నిత్య పూజలు జరిగేలా కృషి చేయడానికి శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఆసక్తి గలవారు 9490095228 నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలని తెలిపారు.



## గణపతి లడ్డు దక్కించుకున్న పద్మశాలి బిడ్డ

**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 05 :**



వినాయకుడి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి పట్టణంలో నిమజ్జన కార్యక్రమాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించిన తరుణంలో వేసిన లడ్డు వేలంపాటలో పాల్గొన్న నక్క రాఘవులు పద్మశాలి ముద్దుబిడ్డ రెండు లక్షల రెండు వేల రూపాయలకు చేజిక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి వారు వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా సన్మానించి లడ్డూను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుడి కృపాకటాక్షాలు ఉంటే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని చెప్పారు.

## ఎంఆర్సిహెచ్ఎస్ ఘనంగా పూర్వ విద్యార్థుల అలుమ్ని ఆత్మీయ సమ్మేళనం

**- సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్**





**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 05:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని మెథడిస్ట్ రూరల్ హై స్కూల్ లో జరిగిన అలుమ్ని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డా.. ఏ.చంద్రశేఖర్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అనేది చదువుకున్న ప్రతి ఒక్కరి జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకం అని అన్నారు. మనం జీవితంలో ఎంత గొప్ప స్థాయిలో ఉన్నా మన విద్యార్థి దశను గుర్తు చేసుకోవడానికి ఇలాంటి అవకాశాలు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరు ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. పట్టణ కేంద్రంగా ఉన్నా ఎంఆర్సిహెచ్ఎస్ రూరల్ హై స్కూల్ ఇక్కడి ప్రాంత విద్యార్థులను ఎంతో మందిని ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దిందని కొనియాడారు. అందులో చదువుకున్నా పూర్వ విద్యార్థులు మళ్ళీ ఇలా కలుసుకోవడం గొప్ప అనుభూతిని ఇస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొగుడంపల్లి మండల అధ్యక్షులు మాక్సూద్ అహ్మద్, జహీరాబాద్ మెథడిస్ట్ చర్చ్ జిల్లా అధికారి రేవ్.సుకుమార్, ఎంఆర్సిహెచ్ఎస్ ప్రిన్సిపల్ టి. సబితా స్వరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు






**తుర్కయంజాల్ వెలుతురు సెప్టెంబర్ 05:**
తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో యోగా గురువు గోపాల్ గారు బ్రిలియంట్ స్కూల్ లో నిర్వహిస్తున్న యోగా కేంద్రంలో యోగా సాధకులు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తమ యోగ గురువు గోపాల్ గారి దంపతులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మనిషి ఏ రంగంలో అయినా రాణించాలంటే గురువు అనే వారు ముఖ్యం అలాంటి గురువులు నిరంతరం తమ యొక్క శిశువుల ఎదుగుదలకు తమ యొక్క శక్తివంచన లేకుండా పోరాడుతారని గురువు లేని విద్య వ్యర్థమని వారు తెలియజేశారు.. మనిషి జీవితంలో ఆరోగ్యం ప్రధానమైనది ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగ ఒక ఔషధం లాంటిదని ప్రాణానికి శ్వాస అనేది గురువు అయితే ఆ గురువును కాపాడేదే యోగ అందుకే ప్రతి ఒక్కరు యోగా సాధన ద్వారా తమ ఆరోగ్యాలు కాపాడుకోవాలని ఈ పరిసర ప్రాంతాలలో వందలాది మంది యోగ సాధకులను తయారు చేయడం వలన చాలా సంతోషంగా ఉందని గోపాల్ గారు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమం బిజెపి రాష్ట్ర నాయకులు దావ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన యోగా సాధకులు రాంరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, యాదవ్ రెడ్డి, బ్రిలియంట్ స్కూల్ ఇంచార్జ్ సార్, శంకర్, భాగ్యమ్మ, మంజుల, స్వరూప, అనిత, స్వప్న, పద్మావతి మరియు పెద్ద సంఖ్యలో యోగా సాధకులు పాల్గొన్నారు

## ఎగువనుంచి ఆగిన వరదనీరు

**- శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు మూసివేత**

**నిజామాబాద్,సెప్టెంబర్5( వెలుతురు):**



నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు శుక్రవారం మూసివేసినట్లు- ప్రాజెక్టు ఎస్ఇ జగదీశ్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల వరకు ఎగువ నుంచి 70,188 వేల క్యూసెక్కుల వరద రావడంతో 9 గేట్ల ద్వారా 24 వేల 950 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలామని తెలిపారు. ఉదయం 11 గంటలకు గేట్లను మూసివేసి మిగతా కాలువల ద్వారా నీటి సరఫరా కొనసాగించామని అన్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1,091.00 అడుగులు, 80.50 టిఎంసిలు కాగా శుక్రవారం సాయంత్రానికి 1,090.10 అడుగులు 77.289 టిఎంసిల నీరు నిల్వ ఉందని ఎఇఇ అక్తర్ తెలిపారు. వరద కెనాల్‌కు 18 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు- డిఇ గణేశ్ తెలిపారు. కాకతీయ కాలువకు 4,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈ రెండు కెనాల్స్ ద్వారా నీటిని విడుదల చేయడంతో జలవిద్యుత్ కేంద్రంలోని 4 టర్బయిన్ల ద్వారా 36.45 మెగావాట్ల కరెంటు- ఉత్పత్తి చేశామని విద్యుత్ ఉత్పత్తి ఉపకేంద్రం డిఇ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 19.5486 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అయిందని తెలిపారు. తాగునీటి అవసరాలకు మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 666 క్యూసెక్కుల నీరు విడుదలవుతోందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

## పేదవారికి కడుపునిండ భోజనం పెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు...**

**- డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి...**

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 05:**
పేదవారికి కడుపునిండ భోజనం పెట్టి ఆత్మగౌరవంగ బ్రతికేందుకు కాంగ్రెస్ పార్టీ వెన్నుదన్నుగా నిలుస్తుందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని సంగారెడ్డి జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు న్యాల్కల్ మండలంలోని మీర్జాపూర్ (ఎన్), హోద్నూర్, ముంగి, మెటల్ కుంట, టేకుర్, తటిపల్లి గ్రామాల్లో నూతనంగా లబ్ధిదారులకు మంజూరు అయిన రేషన్ కార్డులను డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి లు కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ముఖ్య మంత్రి





రేవంత్ రెడ్డి పేద ప్రజలకు కొత్త రేషన్ కార్డులు కొత్త పేర్లు నమోదు సన్న బియ్యం ఇందిరమ్మ ఇండ్లు రుణ మాఫీ రైతు భరోసా అనేక సంక్షేమ పథకాలు ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజలను ఆదుకొనే ప్రభుత్వం ఇచ్చిన మాట నెరవేరే వరకు పేదలకు పని చేసే కాంగ్రెస్ ప్రభుత్వం అని నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమం లో పిఏసిఎస్ చైర్మన్ లు సిద్ది లింగయ్య స్వామి, జగనాథ్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మక్సూద్ అలీ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శామెల్, కాంగ్రెస్ అధ్యక్షులు జి కిరణ్ గౌడ్, ముంగి శ్రీనివాస్ రెడ్డి, రేజింతల్ శ్రీనివాస్ రెడ్డి, షుకూర్, గోపాల్ రెడ్డి, సంగ రెడ్డి, నబి తదితర గ్రామ కాంగ్రెస్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనుభవం, నిబద్ధత గల ప్యానెల్ ను ఎంచుకున్నపుడే బంగారు భవిష్యత్తు

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**ఐడిపిఎల్ వెలుతురు సెప్టెంబర్ 05:**
శుక్రవారం రోజున ఐడిపిఎల్ లోని ఎల్.ఎస్.ఫంక్షన్ హాల్ లో హెచ్ఎంటి ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆర్థిక క్రమశిక్షణ ఉన్నప్పుడే బంగారు భవిష్యత్తు సాధ్యమని, ఖర్చు అయిన తర్వాత మిగిలిన డబ్బును సేవింగ్ గా చూస్తున్నామని, నేటి యువత తమ ఆలోచన ధోరణిని మార్చుకొని ముందుగా సేవింగ్స్ కు ప్రాధాన్యత నిచ్చి ఆ తర్వాతే ఖర్చు చేసినప్పుడు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమన్నారు. మంచి ఆలోచనతో అనుభవం, నిబద్ధత, నిజాయితీ గల ప్యానెల్ హెచ్ఎంటి ఎంప్లాయిస్ ఉద్యోగుల అభివృద్ధి కోసం పనిచేస్తున్న సంఘ సభ్యులకు నా అభినందనలు. ప్రతి ఒక్కరి సొంతింటి కలను నెరవేర్చాలనే ఆలోచనతో హౌసింగ్ సొసైటీని ఏర్పాటుచేసి ఉద్యోగుల అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఈ ప్యానెల్ కు ఉద్యోగులందరూ ఎన్నుకోవాలని, హెచ్.బి.ఎస్ ప్యానెల్ కు నా సంపూర్ణ మద్దతు





ఉంటుంది. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డ్ సొసైటీ సభ్యులు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే గారిని పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జీఎం రాజేందర్, హెచ్.బి.ఎస్ డైరెక్టర్లు పండరి, సత్యనారాయణ, తులసీదాస్, అనంతరాములు, శ్రీశైలం, కళావతి, దివ్య జ్యోతి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీశైలం, మాజీ ఆఫీస్ బేరర్స్ మాధవా చారి, బల్వంత్ రెడ్డి, వెంకన్న, సంఘం నాయకులు దేవేందర్, మధు కృష్ణ, కో - ఆప్షన్ సభ్యులు మురళీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాం

**- మోదా ఇవ్వడానికి జంకుతున్న ప్రభుత్వం**

**- రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది**

**- మిథున్ రెడ్డిని కలిశాక మీడియాతో తమ్మినేని**

**రాజమండ్రి,సెప్టెంబర్5( వెలుతురు):**
ప్రతిపక్ష హోదా ఇవ్వండి అసెంబ్లీ సమావేశాలకు వస్తామన్న మా డిమాండ్‌కు కూటమి ప్రభుత్వం తోకముడుస్తుందని శాసనసభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం విమర్శించారు .. ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో ఆక్రమాలు చేస్తూ ప్రజల్ని భయభ్రాంతులను చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో లూటీలు గృహ దహనాలు మానభంగాలు జరుగు తున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో దారుణమైన పరిస్థితులు చోటు- చేసుకుంటున్నాయని విమర్శించారు. ఇలాంటి పద్ధతులు కొనసాగితే మంచిది కాదని హితవు పలికారు. రెడ్ బుక్ రాజ్యాంగాలు పనికిరావని, ప్రజాస్వామ్య వ్యవస్థలో వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించకూడదని తమ్మినేని సీతారాం అన్నారు.. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని ములాఖాత్‌లో కలిశారు. ఆయనతో పాటు- కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యేలు ఎన్.ఆర్ విశ్వనాథన్ , టీటీడీ బోర్డు మాజీ డైరెక్టర్ సి. విష్ణు రెడ్డి ఉన్నారు.. అనంతరం రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద తమ్మినేని సీతారాం



మీడియాతో మాట్లాడుతూ.. ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయడం ఇది రెండోసారి అన్నారు. నిర్దోషులను దోషులుగా చిత్రీకరించి జైల్లో పెడుతూ.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. ఎంపీ మిథున్ రెడ్డి నిర్దోషి , కచ్చితంగా తన నిర్దోషిత్వాన్ని రుజువు చేసుకొని బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రెడ్ బుక్ రాజ్యాంగం ఎందుకు ? ప్రజాస్వామ్యంలో ఇటు-వంటివి ఏమీ పనికిరావని అన్నారు. ఇది ప్రభుత్వానికి పద్ధతి కాదని, దీనిని సీరియస్ గా పరిగణిస్తున్నామని అన్నారు. ప్రతిపక్ష హోదా ఇవ్వండి అసెంబ్లీ సమావేశాలకు వస్తామన్న మా డిమాండ్ కు కూటమి ప్రభుత్వం తోక ముడుస్తుందని ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలపై అసెంబ్లీలో చర్చించడం ఎందుకు..? అంటూ ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలు ఎలా అమలు అవుతున్నాయో ప్రజలే చెప్తారని తమ్మినేని సీతారాం అన్నారు.

## భారత్‌తో సంబంధాలు దిగజారాయి

**- ట్రూత్‌లో ట్రంప్ వెల్లడి**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్5( వెలుతురు):**
భారత్- అమెరికా సంబంధాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు దిగజారాయనే భావంలో మాట్లాడారు. తాము భారత్, రష్యాలకు దూరమైనట్లే అని వ్యాఖ్యానించారు. షాంఘై సహకార సంస్థ సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌లు కలిసి ఉన్న ఫొటోను షేర్ చేసిన ట్రంప్.. ఆ మూడు దేశాలకు ఉజ్వల భవిష్యత్తు కలిగి ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. భారత్, రష్యాలను చైనాకు కోల్పోయినట్లు- కనిపిస్తోంది. ఆ మూడు దేశాలకు ఉజ్వల, సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నానని ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో వ్యంగ్యంగా పోస్టు పెట్టారు. ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై ట్రంప్ విరుచుకుపడుతున్న వేళ.. తియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎస్‌సీవో సదస్సులో రష్యా, చైనా, భారత్ అధినేతలు ఒకే వేదికపై కనిపించారు. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లపై చర్చించిన వీరు.. తామంతా ఏకతాటిపై ఉన్నట్లు- సంకేతాలిచ్చారు. వీరి సమావేశంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది. ట్రంప్ తీరువల్లే ఆ మూడు దేశాలు ఒక్కటయ్యాయనే వాదన కూడా అమెరికాలో వినిపించింది. ఈ నేపథ్యంలో మిత్ర దేశంగా ఉన్న భారత్ దూరమైనట్లు- ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## తురకపాలెంలో పర్యటించిన వైసిపి బృందం

**- వరుస మరణాలపై గ్రామస్థులతో ఆరా**

**- కలుషజతనీరు కూడా ఓ కారణమని గుర్తింపు**

**- తక్షణ చర్యలు తీసుకోవాలని అంబటి డిమాండ్**

**గుంటూరు,సెప్టెంబర్5( వెలుతురు):**
రూరల్ మండలం తురకపాలెం గ్రామంలో 3 నెలల్లో 30 మంది చనిపోయిన వారి కుటుంబాలను వైసీపీ బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ.. ఒకే లక్షణాలతో ఎక్కువ మరణాలు సంభవించటంతో ఒక్కసారిగా షాక్ అయ్యాను.. జగన్ ఆదేశానుసారం వైసీపీ బృందం వెళ్ళి ఆ గ్రామంలో 15 కుటుంబాలను పరామర్శించాం.. త్రాగు నీటి సమస్యల వల్ల ఇలాంటి పరిస్థితి తలెత్తిందని మా పరిశీలనలో ప్రాథమికంగా తేలింది.. ప్రభుత్వం ఇది కరెక్టా.. కాదా అని తేల్చుకోవాలి అని అంబటి రాంబాబు సూచించారు. ఇక, సంజీవయ్య గుంట అనే ప్రాంతంలో నీరు నిల్వ కావడంతో కలుషితమైతుందని మాజీ మంత్రి రాంబాబు పేర్కొన్నారు. ఆ పాడుబడ్డ గుంట నుంచి నీళ్లను ట్యాంక్ లోకి ఎక్కించారు.. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం



స్పందించలేదు.. మా బృందం వెళ్తుందని తెలుసుకున్న తర్వాత స్థానిక ఎమ్మెల్యే వెళ్ళారు.. గ్రామంలో మంచినీళ్ళు దొరకటం లేదు కానీ మందు మాత్రం విచ్చలవిడిగా లభిస్తుందని గ్రామస్తులు చెబుతున్నారు.. బెల్ట్ షాపులు పెడితే బెల్ట్ తీస్తానన్న చంద్రబాబు మాటలు ఏమయ్యాయని అంబటి రాంబాబు ప్రశ్నించారు. యితే, ప్రభుత్వ నిర్లక్ష్యం వలనే తురకపాలెంలో మరణాలు సంభవించాయని వైసీపీ నేత అంబటి అన్నారు. జనం పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదు.. నీరు కలుషితం కావటం వలనే ఇన్ని మరణాలు సంభవించాయి.. అసలు కలుషిత నీటిని ట్యాంకులోకి ఎక్కించిందెవరో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. మేము ఈ గ్రామాన్ని పరిశీలించేంత వరకు ప్రభుత్వం మేల్కొనలేదు.. మద్యం బెల్టు షాపులు గ్రామంలో విచ్చలవిడిగా ఉన్నాయి.. మద్యం తాగేవారు ఎక్కువగా చనిపోయారు.. కనీసం కొంతకాలమైనా ప్రభుత్వం మినరల్ వాటర్ ని అందించాలి.. శానిటేషన్ అత్యంత అధ్వాన్నంగా ఉంది.. చనిపోయిన వారి కుటు-ంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తక్షణం ఆ గ్రామంలోని బెల్టు షాపులను వెంటనే తొలగించాలన్నారు.. ఇక మీదట తురకపాలెంలో ఒక్క ప్రాణం పోయినా సహించేది లేదని మాజీ మంత్రి రాంబాబు చెప్పుకొచ్చారు. అలాగే, మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయటం దుర్మార్గం అని మాజీమంత్రి అంబాటి తెలిపారు. చంద్రబాబు తన తాబేదారులకు దోచి పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.. తాను అవినీతి చేసినట్టు- కొన్ని మీడియాల్లో వార్తలు రాశారు.. ఆంబోతులకు ఆవులను సరఫరా చేసే బ్యాచ్ మీరు.. నా మీద విజిలెన్స్ విచారణ అంటూ నానా హడావుడి చేస్తున్నారు.. ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదు.. మహా అయితే అరెస్టు చేస్తారు అంతేగా?.. అరెస్టు చేసినా భయపడేది లేదు.. ఇరిగేషన్ డిపార్ట్మెరట్ లో కూడా విచారణ చేస్తున్నారు.. నాపై మరో అక్రమ కేసు పెట్టటానికి ఎ÷-లాన్ చేస్తున్నారు.. కోర్టుల్లోనే తేల్చుకుంటా.. లోకేష్ బెదిరింపులకు భయపడే మనిషిని కాదు.. లోకేష్ రెడ్ బుక్ కు మా ఇంట్లో కుక్క కూడా భయపడదు అని అంబటి రాంబాబు వెల్లడించారు.

# జగన్ నిర్లక్ష్యంతో అమరావతికి దెబ్బ

**- కూటమి రాకతో జోరుగా రాజధాని పనులు**

**- అమరావతిలో అంతర్జాతీయవిమానాశ్రయం అభివృద్ధి**

**- అరాచకం కావాలా..అభివృద్ధా అన్నది ఆలోచించాలి**

**- చాయ్‌పే చర్చ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షుడు మాధవ్**

**విజయవాడ,సెప్టెంబర్5( వెలుతురు):**

జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అమరావతి రాజధాని ప్రాంతం బాగా దెబ్బతిన్నదని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాకతో అమరావతి రాజధాని ప్రాంతం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతోందని ఉద్ఘాటించారు. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి చెందుతుందని నొక్కిచెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతిలో వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు. త్వరలోనే ఏపీ అన్ని విధాలా అభివృద్ధి చెందడం అందరూ చూస్తారని చెప్పుకొచ్చారు. ప్రజలు కూడా ఆలోచనలు చేయాలని సూచించారు. అరాచక పాలన కావాలా.. అభివృద్ధి పాలన కావాలా అనే చర్చ పెట్టాలని కోరారు. ఎవరి హయాంలో ఈ దేశానికి, రాష్ట్రానికి మంచి జరిగిందో మీరే ఆలోచించాలని సూచించారు. ఆత్మ నిర్భర్ భారత్ కోసం అందరం కలిసి అడుగులు వేద్దామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. శుక్రవారం కృష్ణలంక సత్యంగారి హోటల్ సెంటర్‌లో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాధవ్ పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న పలు సమస్యలను మాధవ్ దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పని తీరుపై తమ అభిప్రాయాలను ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడారు. అనేక ఆలోచనలు, చర్చల ద్వారా ఎలాంటి



సమస్యకు అయినా పరిష్కారం దొరుకుతుందని చెప్పుకొచ్చారు. ప్రజల నాడీ, వారి సమస్యలను తెలుసుకునేందుకు తాము చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటు-న్నామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యలు, అక్కడి విశిష్టతను గుర్తించి వాటిని కాపాడేందుకు చర్యలు తీసుకుంటాం. టీ- తాగుతూ... ప్రజల ఆలోచనలు, కూటమి ప్రభుత్వం ఏం చేస్తే బాగుంటుందనే అభిప్రాయాలను తెలుసుకుంటు-న్నాం. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందో కూడా చెబితే సూచనలు స్వీకరిస్తాం. ప్రజలను నేరుగా కలిసి వారి అభిప్రాయాలను, వారి ఆలోచనలు, సూచనలు తెలుసుకోవడం ద్వారా ఆ ప్రాంతానికి, రాష్ట్రానికి ఇంకా మంచి చేసే అవకాశం ఉంటుంది. జీఎస్టీ పన్నులు తగ్గించి పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉపశమనం కలిగించారు. నిత్యావసర వస్తువుల ధరలు బాగా తగ్గడం ద్వారా ప్రజలకు కొనుగోలు శక్తి పెరుగుతుంది. సిగరేట్, గుట్కా వంటి మత్తుపదార్థాలకు, లగ్జరీ కార్లకు మాత్రం నలభై శాతం పన్ను పెంచారు. ప్రధాని మోదీ ప్రజల మనిషి... ప్రజల మేలు కోసం ఎప్పుడూ ఆలోచనలు చేస్తారు. గత ఏడాది ఏపీకి పది లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. జాతీయ రహదారుల కనెక్టివిటి, రైలు మార్గాల పెంపుతో ప్రజలకు ఉపయోగకరంగా ఉంటు-ంది. విజయవాడ, గుంటూరు, తెనాలి, అమరావతిలను కలుపుతూ ఓఆర్ఆర్ నిర్మాణం జరుగుతోంది. అన్ని రకాల పరిశ్రమలు ఏపీలో ఏర్పాటు- అవుతున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడం ద్వారా ప్రజల ఆదాయ వనరులు పెరుగుతున్నాయి. 75 వసంతాల స్వాతంత్య్ర కాలంలో ఎంతో పురోగతి సాధించాం. వచ్చే పాతికేళ్లల్లో ప్రపంచంలో మన భారతదేశం మొదటి స్థానంలో ఉండాలనేది మన లక్ష్యం. మన ప్రాంతాల్లో తయారయ్యే ఉత్పత్తులను కొనుగోలు చేయాలి. మళ్లీ దేశ వ్యాప్తంగా స్వదేశీ ఉద్యమం ప్రారంభం కావాలని పీవీఎన్ మాధవ్ సూచించారు.

## అసెంబ్లీకి వరుసగా గైర్ హాజరు

**- జగన్ సభ్యత్వం రద్దు కావచ్చు**

**- డిప్యూటి స్పీకర్ రఘురామ రాజు**

**భీమవరం,సెప్టెంబర్5( వెలుతురు):**

ప్రతిపక్ష హోదా అడుగుతున్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ- స్పీకర్ రఘు రామ కృష్ణరాజు హాట్ కామెంట్స్ చేశారు. జగన్ చంటి పిల్లొడని.. చందమామా కోసం మారాం చేసినట్లుగా ఆయన చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. జగన్ 60 రోజులు అసెంబ్లీ సమావేశాలకు రాకపోతే ఆటోమేటిక్‌గా డిస్ క్వాలిఫై అయిపోతారని ఎద్దేవా చేశారు. ఈసారి జరిగే అసెంబ్లీ సమావేశాలకు జగన్ రాకపోతే పులివెందుల అసెంబ్లీకి బై ఎలక్షన్ వచ్చే అవకాశం ఉండవచ్చని చెప్పుకొచ్చారు. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లాలో రఘురామ పర్యటించారు. ఈ సందర్భంగా రఘురామ మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యేలు శాసనసభా సమావేశాలను బహిష్కరిస్తే ఆ పదవికి అర్హత లేనట్లు-గానే భావించాలని పేర్కొన్నారు. వయసులో పెద్దవాడిగా, శాసనసభా ఉపసభాపతిగా సమావేశాలకు జగన్ రావాలని కోరుతున్నానని అన్నారు. ఈసారి జరిగే అసెంబ్లీ సమావేశాలకు రావడానికి జగన్ సిద్ధమా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సవాల్ విసిరారని.. ఆ సవాల్‌ను జగన్ స్వీకరించాలని సూచించారు. వైసీపీ గెలిచిన 11 స్థానాలకు కూడా బై ఎలక్షన్ వచ్చే అవకాశాలు ఉన్నాయని రఘురామ కృష్ణరాజు పేర్కొన్నారు.

## గణేశ్ నిమజ్జనంలో అపశృతి

**- నిమజ్జనానికి వెళ్లిన యువకుడు మృతి**

**మెదక్,సెప్టెంబర్5( వెలుతురు):**

జిల్లాలో విషాదం చోటు- చేసుకుంది.. జిల్లాలోని హవేలీ ఘనపూర్ తొగిటలో గణేష్ నిమజ్జనానికి వెళ్లిన యువకుడు కుంటలో శవమై తేలాడు. శుక్రవారంజరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. తొగిట గ్రామానికి చెందిన 17 ఏళ్ళ సుధాకర్ అనే యువకుడు శుక్రవారం సాయంత్రం రామస్వామి కుంటలో గణేష్ నిమజ్జనానికి వెళ్ళాడు. నిమజ్జనం అనంతరం కనిపించకుండా పోయాడు. సుధాకర్ కనిపించకుండా పోవడంతో పోలీసులకు సమాచారం అందించారు గణేష్ మండపం నిర్వాహకులు. నిర్వాహకుల సమాచారంలో గాలింపు చేపట్టిన పోలీసులు రామస్వామి కుంటలో సుధాకర్ మృతదేహాన్ని గుర్తించారు. ఈ ఘటనపై మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు హవేలీ ఘనపూర్ పోలీసులు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు. సుధాకర్ మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గణేష్ నిమజ్జనానికి సందడిగా వెళ్లిన కొడుకు తిరిగిరాని లోకాలకు చేరడంతో తీవ్ర దుఃఖంలో మునిగి పోయారు తల్లిదండ్రులు. సుధాకర్ ప్రమాదవశాత్తు కుంటలో పడిపోయాడా లేక ఆత్మహత్య చేసుకునేందుకే కుంటలో దూకాడా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

## తురకపాలెంలో అంతుచిక్కని వ్యాధి

**- అత్యవసర సమీక్ష నిర్వహించిన సిఎం చంద్రబాబు**

**- ఎయిమ్స్ వైద్యులను రప్పించాలని ఆదేశం**

**అమరావతి,సెప్టెంబర్5( వెలుతురు):**

గుంటూరు జిల్లా తురకపాలెంలో అంతుచిక్కని వ్యాధితో గత రెండు నెలలుగా సంభవిస్తున్న వరుస మరణాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం అత్యవసర సమీక్ష నిర్వహించారు. దీనిని హెల్త్ ఎమర్జెన్సీగా పరిగణించాలని, అనారోగ్య తీవ్రత ఎక్కువగా ఉన్నవారిని ఆస్పత్రుల్లో చేర్పించి అత్యవసర చికిత్స అందించాలని ఆదేశించారు. ఇప్పుడు అనారోగ్యంతో ఉన్న తురకపాలెం గ్రామస్థులకు 'మెలియోయిడోసిస్' వ్యాధి లక్షణాలు ఉన్నట్టు- వైద్యాధికారులు అనుమానం వ్యక్తం చేశారు. బ్లడ్ శాంపిల్స్ ల్యాబులకు పంపడం జరిగిందని,72 గంటల్లో రిపోర్టులు వస్తాయని సీఎంకు తెలిపారు. పశుపోషణ పైనా ఎక్కువ మంది ఆధారపడటంతో పశు వుల నుంచి ఏమైనా బ్యాక్టీరియా వ్యాప్తి చెందవచ్చనే కోణంలోనూ పరిశీలన జరుపుతున్నామన్నారు. తురకపాలెంలో డయాబెటిస్, హైపర్ -టె-న్షన్, కార్డియాక్, బ్రెయిన్ స్ట్రోక్ వంటి వ్యాధులు ఎక్కువగా ఉన్నాయని, అలాగే అక్కడ ఆల్కహాల్ వినియోగం అధికంగా ఉందని, స్టోన్ క్రషర్లు ఆ ప్రాంతంలో ఎక్కువగా ఉండటంతో వాతావరణ నాణ్యతను కూడా చెక్ చేస్తున్నామని వివరించారు. మొదట జ్వరం, దగ్గు, తర్వాత ఊపిరితిత్తులు దెబ్బతినడం వంటి లక్షణాలు ఎక్కువ మందిలో సాధారణంగా కనిపిస్తున్నాయని అధికారులు చెప్పారు. యాంటిబయాటిక్స్ ఆరు వారాలు నిరంతరాయంగా వాడటం వల్ల వ్యాధి నియంత్రణలోకి వస్తోందని చెప్పారు. దీనిపైన మరింత లోతుగా అధ్యయనం చేస్తున్నామన్నారు. మైక్రోబయాలజీ డిపార్ట్‌మెంట్ కూడా పరిశోధన చేస్తోందని తెలిపారు. 'ఎయిమ్స్' సహా కేంద్ర వైద్య బృందాలు రప్పించాలని, అవసరమైతే అంతర్జాతీయ వైద్యుల సాయం తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

## గణేశ్ నిమజ్జనంలో అపశృతి


**- ట్రాక్టర్‌ను ఢీకొన్న డిసిఎం..ఇద్దరు మృతి**

**మహబూబ్‌నగర్,సెప్టెంబర్5( వెలుతురు):**

జాతీయ రహదారిపై ముందుగా వెళ్తున్న ట్రాక్టర్‌ను డీసీఎం బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా నాచపల్లి గ్రామానికి చెందిన 11 మంది గురువారం అర్ధరాత్రి దాటాక జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం బీచుపల్లి వద్ద ఉన్న కృష్ణా నదిలో వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. తిరుగు ప్రయాణంలో ట్రాక్టర్‌పై గ్రామానికి బయలుదేరారు. ఈక్రమంలో వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ శివారులో డీసీఎం వాహనం వెనక వైపు నుంచి ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టింది. ట్రాక్టర్ ఇంజిన్‌పై డ్రైవర్ పక్కన కూర్చున్న మండ్ల శంకర్ (21), గుప్తా సాయి తేజ (23) అక్కడికక్కడే మృతి చెందారు. విష్ణు, అబ్దుల్లాకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. డీసీఎం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గానికి చెందినదిగా గుర్తించారు. వాహన డ్రైవర్ పరారీలో ఉన్నాడు.

## యాదాద్రీశుడికి ఇంటిని కానుకగా ఇచ్చిన భక్తుడు

**హైదరాబాద్,సెప్టెంబర్5( వెలుతురు):**



ఇటీవల తిరుమల శ్రీవారికి హైదరాబాద్‌కు చెందిన ఓ దంపతులు తమ ఇంటిని విరాళంగా ఇచ్చారు. ఇప్పుడు అదే తరహాలో మరో విశ్రాంత ఉద్యోగి తన ఇంటిని యాదగిరి శ్రీలక్ష్మీనృసింహ స్వామికి కానుకగా అందచేశారు. దీనివిలువ నాలుగు కోట్లు ఉంటుందని అంటున్నారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి ముత్తినేని వెంకటేశ్వర్లు.. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానానికి విశేషమైన విరాళాన్ని అందించారు. హైదరాబాద్ తిలక్‌నగర్‌లో 152 గజాల్లో ఉన్న, రూ.4 కోట్ల విలువైన తన మూడంతస్తుల ఇంటిని ఆలయానికి దానం చేశారు. ఆలయ ఈవో వెంకట్రావు సమక్షంలో శ్రీలక్ష్మి నరసింహస్వామి పేరు మీద చిక్కడపల్లిలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో గురువారం రిజిస్ట్రేషన్ చేయించారు. తర్వాత పత్రాల్ని ఆలయ ఈవో వెంకట్రావుకు అందించారు. ఈ సందర్భంగా ఈవో.. దాత వెంకటేశ్వర్లును స్వామివారి కండువాతో సన్మానించి, ప్రసాదం అందించారు. దాతను దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యకార్యదర్శి శైలజా రామాయ్యర్ అభినందించారు.

## ఎరువుల సరఫరాపై కలెక్టర్ సమీక్ష

**- రైతులతో నేరుగా ఫోన్ ఇన్ కార్యక్రమం**

**విజయవాడ,సెప్టెంబర్5( వెలుతురు):**



ఎరువుల సరఫరా, సమస్యలపై రైతుల సందేహాలను నివృత్తి చేసేందుకు శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి రైతుల నుంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి జగ్గయ్యపేట, ఎ.కొండూరు, తిరువూరు, నందిగామ, గొల్లపూడి.. ఇలా వివిధ ప్రాంతాల నుంచి 45 ఫోన్ కాల్స్ వచ్చాయి. ప్రతి ఫోన్ కాల్‌ను స్వీకరించి.. రైతు చెప్పిన సమస్యను విని, ఆ సమస్యపై అక్కడే ఉన్న అధికారులను ఆరా తీసి, పరిష్కారానికి ఆదేశాలిచ్చారు. ఎంత విస్తీర్ణంలో పంట వేశారు? ఇప్పటివరకు ఎన్ని కట్టలు తీసుకెళ్లారు? ఇప్పుడు ఎన్ని సంచులు కావాలి? క్షేత్రస్థాయిలో మీకు ఎదురైన ఇబ్బంది ఏమిటి? ఇంత వరకు సంబంధిత సొసైటీ-కి ఎంత సరఫరా చేశారు? ఈ రోజు ఎంత మొత్తం అందుబాటు-లో ఉంది.. ఇంకా ఎంత వస్తుంది.. ఇలా ప్రతి అంశాన్నీ క్షుణ్ణంగా వివరించారు. మోతాదుకు మించి వాడకుండా సూచనలు చేశారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సలహా ప్రకారం... వరి నాటు- వేసినప్పుడు ఒకటో విడతగా ఎకరానికి 30 కిలోలు, నాటు- వేసిన 30 రోజులకు రెండో విడతగా ఎకరానికి 30 కిలోలు, నాటు- వేసిన 60 రోజులకు మూడో విడతగా ఎకరానికి 30 కిలోలు వేయొచ్చన్నారు. రెండు, మూడో విడతల్లో అధిక దిగుబడులకు, పర్యావరణ పరిరక్షణకు, నేల సారాన్ని కాపాడుకునేందుకు నానో యూరియాను ఉపయోగించాలని సూచించారు. అర లీటర్ నానో యూరియాను స్ప్రే చేస్తే ఒక సంచి యూరియాను వినియోగించినట్లని వివరించగా.. తప్పనిసరిగా నానో యూరియాను వినియోగిస్తామని, తోటి రైతులను కూడా నానో యూరియా ఉపయోగించేలా ప్రోత్సహిస్తామని కొందరు రైతులు చెప్పారు. పంట విస్తీర్ణం, విడతల వారీగా అవసరమైన ఎరువులను పంపిణీ చేసే విషయంలో ఎక్కడా ఏ రైతుకూ ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు- తెలిపారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వదంతులు నమ్మవద్దని, కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కమాండ్ కంట్రోల్ రూమ్ అందుబాటు-లో ఉందని.. రైతులు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, జిల్లా సహకార అధికారి డా. ఎస్.శ్రీనివాసరెడ్డి, మార్క్ ఫెడ్ అధికారి నాగ మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలంకలో ఘోర రోడ్డు ప్రమాదం

**- బస్సులోయలో పడి 15మంది దుర్మరణం**

**కొలంబో,సెప్టెంబర్5( వెలుతురు):**

శ్రీలంకలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దాదాపు 30 మంది ప్రయాణీకులతో వెళుతున్న బస్సు కొండపై నుంచి లోయలోకి పడిపోయింది. ఈ ప్రమాదం వల్ల 15 మంది ప్రయాణీకులు మృతి చెందారు. 16 మంది గాయాలపాలయ్యారని శుక్రవారం పోలీసు అధికారి తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి స్థానికి పోలీసు అధికారి తెలిపిన వివరాల ప్రకారం.. 'కొలంబోకి తూర్పున 280 కిలోమీటర్ల దూరంలో వెల్లవాయ పట్టణానికి సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. గురువారం రాత్రి ప్రయాణీకులతో వెళుతున్న బస్సు అదుపుతప్పి లోయలోకి పడిపోవడం వల్ల అక్కడిక్కడే 15 మంది ప్రయాణీకులు మృతి చెందారు. ఐదుగురు చిన్నారులతో సహా 16 మంది గాయాలపాలయ్యారని తెలిపారు. డ్రైవర్ బస్సును అతివేగంతో నడపడంతో అదుపుతప్పి మరొక వాహనాన్ని ఢీకొనడంతో కొండపై నుండి బోల్తాపడి లోయలోకి పడిందని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని చెప్పారు. లోయలో పడిన బస్సు పూర్తిగా ధ్వంసమైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

## రాజధానికి రాయబరేలిలో హాల్ట్ కల్పించండి

**- రైల్వే మంత్రికి రాహుల్ లేఖ**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్5( వెలుతురు):**

దిబ్రూఘర్ నుండి న్యూఢిల్లీ వెళ్లే రాజధాని ఎక్స్‌ప్రెస్‌ను రారుబరేలి జంక్షన్‌లో ఆపాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ కోరారు. ఈ అంశంపై రాహుల్‌గాంధీ రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్‌కి లేఖ రాసినట్లు- ఆయన సన్నిహితుడు, అమేథీ ఎంపి కిషోరి లాల్ శర్మ శుక్రవారం ధృవీకరించారు. రైళ్లు రారుబరేలి జంక్షన్‌లో ఆగేలా ఏర్పాటు- చేయాలనే ప్రజల డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన రైల్వే మంత్రిని కోరారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ రారుబరేలి మీదుగా వెళుతుందని, కానీ జంక్షన్‌లో ఆగడం లేదని అన్నారు. తమ ప్రయాణాన్ని సులభతరం చేసేందుకు, ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లేందుకు వీలుగా రారుబరేలీ స్టేషన్‌లో ఆగాలని తన నియోజకవర్గం ప్రజలు చాలా కాలంగా కోరుతున్నట్లు- తెలిపారు. ఈ డిమాండ్ చాలా కాలంగా పెండింగ్‌లో ఉందని, ఆమోదించడం ద్వారా తన నియోజకవర్గ ప్రజల ప్రయాణం సులభతరం అవుతుందని అన్నారు.

## సిఎం రేవంత్‌తో జర్మన్ ఫార్మా ప్రతినిధుల భేటీ

### తెలంగాణలో మెడికల్ ఈక్విప్‌మెంట్ యూనిట్ ఏర్పాటుకు ఆసక్తి

**హైదరాబాద్,సెప్టెంబర్5( వెలుతురు):**



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జర్మనీకి చెందిన బెబిగ్ మెడికల్ సీఈవో జార్జ్ చాన్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. తెలంగాణలో మెడికల్ ఎక్విప్ మెంట్ ఉత్పత్తి యూనిట్ ను ప్రారంభించడానికి ఆసక్తి చూపుతున్నట్లు జర్మన్ కంపెనీ తెలిపింది. తెలంగాణలో మెడికల్ ఎక్విప్ మెంట్ ఉత్పత్తి యూనిట్‌ను ఏర్పాటు- చేసేందుకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ తెలిపారు..అనువైన స్థలం, ఇతర అంశాలకు సంబంధించి అధ్యయనం చేసి రిపోర్టు అందించాలని అధికారులకు సిఎం ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెడికల్ ఎక్విప్ మెంట్ తో పాటు-, క్యాన్సర్ చికిత్సకు ఉపయోగపడే రేడియేషన్ సెంటర్స్‌ను ఏర్పాటు- చేయాలని కంపెనీ ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## టీచర్ల ప్రభావం ఎప్పటికీ మరవలేం

కోచింగ్ విషయంలో చుక్కా రామయ్య కచ్చితంగా ఉండేవారు. పదివేల మంది దరఖాస్తు చేస్తే వందమందికి ఐఐటీ- శిక్షణ ఇచ్చేవారు. వందకు వందమందినీ ఐఐటీకి పంపేవారు.. అదీ ఆయన గొప్పతనం. ముఖ్యమంత్రిగా నేను సిఫారసు చేసినా సీటు- ఇవ్వబోనని చెప్పేవారు. అందుకే చుక్కా రామయ్య అంటే గౌరవం పెరిగింది.. పిలిపించి మాట్లాడా. మీ కోచింగ్ ప్రత్యేకత ఏమిటని అడిగి తెలుసుకున్నా అని సీఎం తెలిపారు. ఇకపోతే సాధారణంగా రాజకీయ నాయకుల పిల్లలు చదువుకోరు. లోకేశ్ చదువు గురించి నా భార్యే చూసేది.. ఆ క్రెడిట్ ఆమెదే. డీఎస్సీ అంటే ఎప్పుడూ జాప్యం చేయను.. సమయానికి భర్తీ చేస్తా. ఒకప్పుడు టీ-చర్ల బదిలీలు జడ్పీ ఛైర్మన్ చేతిలో ఉండేవి. టీచర్ల బదిలీల్లో కౌన్సిలింగ్ పక్రియ తెచ్చింది నేనే. కొన్ని ఉద్యోగాల్లో పురుషుల కంటే మహిళలే ఎక్కువ సంపాదిస్తున్నారు. తల్లికి వందనం పేరుతో పిల్లలు చదువుకునేందుకు అండగా ఉన్నాం. ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం ఇస్తున్నామని అన్నారు. నేను ఉండగా ఉద్యోగులకు ఇబ్బంది రాదు.. రానివ్వను. ఉద్యోగుల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే బాధ్యత నాది. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. టీ-చర్లు తమ సిలబస్‌ను కూడా రీరైట్ చేసుకోవాలి. పిల్లలకు ఎలాంటి సిలబస్ అవసరమో రివైజ్ చేసుకోవాలి. టెక్నాలజీ విషయంలో నేటితరం పిల్లలు చాలా ఫాస్ట్‌గా ఉన్నారు. సమాజంలో జరిగే మార్పులకు అనుగుణంగా కరిక్యులమ్ ఉండాలి. ఉపాధ్యాయులు కూడా నిత్యం అప్‌డేట్ కావాలి. పిల్లల్లో సృజనాత్మకతను పెంచే బాధ్యత గురువులదేనని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాల నుంచి ఎందరో స్ఫూర్తి పొందుతున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. సర్వేపల్లి జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథులుగా సీఎం చంద్రబాబు హాజరయ్యారు. టీచర్లందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్ చదువుతున్నప్పుడే పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేసేలా విద్యార్థులను సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు సూచించారు. హాస్టళ్లతో విద్యాశాఖ సమన్వయం చేసుకుంటూ విద్యార్థులను పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేయాలని ఆదేశించారు. ఇటీవల ఐఐటీలకు వెళ్లిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు తనను కలిశారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకునే విద్యార్థులను ప్రతిష్టాత్మక జాతీయ విద్యా సంస్థల్లో అడ్మిషన్లు సాధించేలా తీర్చిదిద్దాలని తెలిపారు. ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్‌లో ఆంధ్ర యూనివర్సిటీకి నాలుగో ర్యాంక్ రావడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటివి మరిన్ని రావాలని ఆకాంక్షిస్తున్నట్లు- స్పష్టం చేశారు. పిల్లల్లో విజ్ఞాన జ్యోతులు వెలిగిస్తున్న వారందరికీ అభినందనలు తెలిపారు. అంకితభావంతో పనిచేస్తూ ముందుతరాలకు మార్గదర్శులు కావాలని టీ-చర్లకు సూచించారు. గురువులు చూపించిన దారిలో నడవడం వల్లే తాను స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ-లో చదువుకోగలిగానని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు.పిల్లల జీవితాలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే. విద్యాశాఖలో ఏడాదిలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం. లీప్ మోడల్‌ను అందరం కచ్చితంగా అమలు చేయాలి. మెగా పేరెంట్-టీచర్ సమావేశాలు ఏర్పాటు- చేశాం. పిల్లలను యోగా, క్రీడలు, ఎన్‌సీసీ వైపు ప్రోత్సహిస్తున్నాం. ప్రభుత్వ విద్యను రాజకీయాలకు దూరంగా ఉంచాం. పుస్తకాల సంచులపై ప్రముఖుల ఫొటోలు ముద్రించాం. సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ పేర్లు పెట్టాం. చంద్రబాబు అంటేనే డీఎస్సీ.. డీఎస్సీ అంటే చంద్రబాబు. ఆయన ఆధ్వర్యంలో 13 డీఎస్సీ నోటిఫికేషన్లు ఇచ్చి 1,83,000 టీచర్ పోస్టులు భర్తీ చేశారు. మొన్నటి డీఎస్సీపై 70 కేసులు పెట్టారు.. అయినా వెనక్కి తగ్గలేదు. న్యాయపరమైన సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నాం అని లోకేశ్ వివరించారు. ఈ సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

https://epaper.velthuru.com

# వెలుతురు

## cinema

## ఫుల్ జోష్‌లో మన శంకర వరప్రసాద్ గారు

### తాజా షూటింగ్ షెడ్యూల్ విడుదల




అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్రకథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు'. చిరుతో పాటు– ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌తో ఉంది. తాజా అప్‌డేట్‌ను చిత్రబృందం షేర్ చేసింది. కొత్త షెడ్యూల్‌కు సంబంధించిన వివరాలను పంచుకుంది. ఇప్పటికే ఈ సినిమా కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా మరో షెడ్యూల్‌ను ప్రారంభించారు. నేటి నుంచి సెప్టెంబర్ 19 దాకా చిత్రీకరణ జరగనుంది. ఇందులో రెండు పాటలు చిత్రీకరించనున్నట్లు– టీమ్ తెలిపింది. ఇవి కొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని పేర్కొంది. సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు– టీమ్ తెలిపింది. వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ మూవీని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. తాజాగా సాహు గారపాటి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అక్టోబర్ 5 నుంచి నిర్వహించనున్న మరో షెడ్యూల్‌లో వెంకటేశ్ భాగం కానున్నట్లు– తెలిపారు ఇక వచ్చే ఏడాది చిరంజీవి వరుసగా రెండు సినిమాలతో అలరించనున్నారు. ఏడాది ప్రారంభంలో సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్‌గారు'తో సందడి చేసేందుకు సిద్ధమవుతుండగా.. వేసవిలో 'విశ్వంభర'తో పలకరించనున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా 'విశ్వంభర' ముస్తాబవుతోంది. ఇందులో వీఎఫ్ఎక్స్‌కు అధిక ప్రాధ్యానత ఉండగా.. 'మన శంకర వరప్రసాద్‌గారు'లో 5 శాతం మాత్రమే వీఎఫ్ఎక్స్ ఉపయోగించారు. 'విశ్వంభర'లో చిరు సరసన త్రిష కనిపించనుండగా.. 'మన శంకర వరప్రసాద్‌గారు'లో నయనతార నటిస్తున్నారు. ఈ రెండు సినిమాల ప్రచార చిత్రాలు ఆకట్టుకోవడంతో వీటిపై అంచనాలు నెలకొన్నాయి.

## డిసెంబర్‌లో విడుదలకు సిద్ధంగా అఖండ-2




నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ 'అఖండ 2' విడుదలపై అభిమానుల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయిలో విజయం సాధించిన 'అఖండ' కు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమా, తొలుత సెప్టెంబర్ 25న రిలీజ్ అవుతుందన్న ప్రకటన వచ్చినా, తర్వాత రిలీజ్ వాయిదా పడింది.తాజాగా ఓ పబ్లిక్ ఈవెంట్‌లో పాల్గొన్న బాలకృష్ణ, 'అఖండ 2' రిలీజ్‌పై స్పందించారు. ఈ ఏడాది డిసెంబర్ మొదటి వారంలో సినిమా థియేటర్లలోకి వస్తుందని తెలిపారు. అయితే ఖచ్చితమైన విడుదల తేదీని మాత్రం వెల్లడించలేదు. ఫ్యాన్స్ అంచనాల ప్రకారం, డిసెంబర్ 5 శుక్రవారం కావడంతో అదే రోజు రిలీజ్ అయ్యే అవకాశముంది. కానీ సినిమా మేకర్స్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. ఇప్పటికే బాలకృష్ణ తన డబ్బింగ్ పార్ట్ పూర్తి చేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఫుల్ స్పీడ్‌లో సాగుతున్నాయి. ముఖ్యంగా వీఎఫ్ఎక్స్ వర్క్ ఎక్కువగా ఉండటంతో, సినిమాకు కావాల్సిన మాస్ విజువల్ ఎఫెక్ట్ డెలివర్ చేయాలంటే మరికొంత సమయం అవసరం కావడంతోనే రిలీజ్ వాయిదా వేశామని చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమాలో బాలయ్య సరసన సంయుక్తా మినన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. విలన్ పాత్రలో ఆది పినిశెట్టి కనిపించ నున్నారు. మాస్, ఆధ్యాత్మికత, సామాజిక అంశాలు, యువతకి సందేశం ఇలా విభిన్న అంశాలను మిళితం చేస్తూ బోయపాటి శ్రీను ఈ సినిమాను భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు– సమాచారం. తమన్ సంగీతం, పవర్‌ఫుల్ డైలాగ్స్, భారీ యాక్షన్ సన్నివేశాలు అభిమానులకు మాస్ ఫెస్టివల్‌ను తలపించేలా ఉంటాయని టాక్. రిలీజ్‌కు ముందే ఈ సినిమా డిజిటల్ హక్కులు భారీ ధరకు అమ్ముడయ్యాయని సమాచారం. ఫిలింనగర్ వర్గాల సమాచారం ప్రకారం, ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ 'జియో హాట్‌స్టార్', రూ.85 కోట్లు– చెల్లించి డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులు సొంతం చేసుకుంది. సింహ, లెజెండ్, అఖండ వంటి హిట్ చిత్రాల తర్వాత బాలయ్య – బోయపాటి కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో విశ్వాసం మరో లెవెల్‌కి చేరింది. ఇప్పుడు అదే జోడీ నుంచి వస్తున్న 'అఖండ 2' మరింత భారీ అంచనాలను క్రియేట్ చేస్తోంది.




## పుష్ప తరహాలో గంజాయి స్మగ్లింగ్

### అనుష్క నటించి మెప్పించిన ఘాటి

సున్నితమైన కథలతో సినీప్రియుల్ని అలరించే దర్శకుడు క్రిష్ జాగర్లమూడి. అనుష్కను యాక్షన్ కోణంలో చూపిస్తూ 'ఘాటి' సినిమాని తీసుకొచ్చారు. ఆంధ్రా–ఒడిశా సరిహద్దుల్లోని తూర్పు కనుమల్లో జరిగే కథ ఇది. అక్కడి ఎత్తయిన పర్వతాల మధ్య ఓ కొండ నీడ మరో కొండపై పడే చోట నాలుగు రకాల గంజాయిలు పెరుగుతాయి. వాటిలో అత్యంత నాణ్యమైనది, ఖరీదైనది శీలావతి రకం. ఆ కనుమల్లో పండే ఈ గంజాయి పంటపై పూర్తి ఆధిపత్యం కాష్టాల నాయుడు (రవీంద్ర విజయ్), కుందుల నాయుడు (చైతన్య రావు) సోదరులదే. కనుమల్లో పండే గంజాయి పంటను ఘాటీ తెగ కూలీలు పోలీసుల కంట పడకుండా అక్రమంగా నాయుడు సోదరుల అడ్డాకు చేరవేస్తే.. దాన్ని వాళు తమ బాస్ మహావీర్ (జిషు సేన్ గుప్తా)కు పంపుతారు. అతని కార్టెల్ దాన్ని దేశ విదేశాలకు అక్రమ మార్గాల్లో ఎగుమతి చేసి సొమ్ము చేసుకోవడం పరిపాటి. అయితే ప్రాణాలకు తెగించి గంజాయిని అక్రమ రవాణా చేసే ఘాటీలకు కష్టానికి తగ్గ ఫలితం, గౌరవం దక్కకపోవడంతో ఆ తెగకు చెందిన దేశీరాజు (విక్రమ్ ప్రభు) ఓ ఆలోచన చేస్తాడు. తన మరదలు శీలావతి (అను)తో పాటు– తోటి ఘాటీలతో కలిసి ఓ కొత్త దందాకు తెర లేపుతాడు. గంజాయిని ద్రవరూపంలోకి మార్చి దేశ విదేశాలకు ఎగుమతి చేయడం మొదలు పెడతారు. అయితే ఈ విషయం నాయుడు సోదరులకు తెలియడంతో ఘాటీలను అంతమొందించేందుకు సిద్ధమవుతారు. ఈ క్రమంలో శీలావతికి జరిగిన అన్యాయమేంటి? నాయుడు సోదరులతో ఆమె ఎలాంటి యుద్ధం చేసిందన్నదే సినిమా కథ. ఇది గంజాయి అక్రమ రవాణా నేపథ్యంలో సాగే కథగా కనిపించినప్పటికీ.. ప్రధానంగా ఇదొక ప్రతీకార కథ. . నిజానికి ఈ కథ.. దీంట్లోని స్మగ్లింగ్ నేపథ్యాన్ని చూస్తే 'పుష్ప' ఛాయల్లో నుంచి వచ్చిన సినిమాలాగే అనిపిస్తుంది. అయితే అందులో హీరో ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ తన సామ్రాజ్యాన్ని అంతకంతకూ విస్తరించుకుంటూ వెళ్లే ప్రయత్నం చేయగా.. ఇందులో కథానాయిక గంజాయి స్మగ్లింగ్ వల్ల జరుగుతున్న అనర్థాల్ని, దారుణాల్ని చూసి ఆ స్మగ్లింగ్‌నే ఆపి తమ తెగతో పాటు ఎంతో మంది ప్రజల్ని కాపాడేందుకు నడుం బిగిస్తుంది.తూర్పు కనుమలు.. అక్కడి కొండల మధ్య సాగే గంజాయి అక్రమ సాగు.. దాన్ని దందాగా చేసుకుని బతికే నాయుడు సోదరులు.. అతనిపైనున్న కార్పొరేట్ ముఠాను చూపిస్తూ కథను ప్రారంభించిన తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. ఆ తర్వాత ఘాటి తెగను తెరపైకి తెచ్చి వాళ్ల నేపథ్యాన్ని.. గంజాయి స్మగ్లింగ్‌లో వాళ్ల శక్తి సామర్థ్యాల్ని పరిచయం చేశారు. ప్రథమార్ధమంతా ఓ సామాన్య మహిళగా కనిపించిన కథానాయిక పాత్ర.. ద్వితీయార్ధంలో ఆరంభం నుంచే అమ్మోరులా విజృంభించడం ప్రేక్షకుల్లో ఓ జోష్‌ను నింపుతుంది. ఈ క్రమంలో గుహలో నాయుడు ముఠాతో జరిగే యాక్షన్ సీక్వెన్స్, బస్సులో పోలీసు తల తెగ నరికే ఎపిసోడ్ రోమాంచితంగా ఉంటాయి. శీలావతిగా పూర్తి రా అండ్ రస్టిక్ లుక్‌లో అనుష్క ఆకట్టుకుంది. ఆమె ఇంత వరకూ ఈ తరహా పాత్రలో కనిపించలేదు. యాక్షన్ సన్నివేశాల్లోనూ అదరగొట్టింది. విద్యాసాగర్ పాటలు, నేపథ్య సంగీతం సినిమాకి బలాన్నిచ్చాయి. తూర్పు కనుమల అందాల్ని మనోజ్ తన కెమెరాతో చక్కగా ఒడిసిపట్టారు.



# జిఎస్టీ సంస్కరణలతో రూ.3,700 కోట్ల నష్టం

## - ఎస్‌బిఐ నివేదికలో అంచనా




**న్యూఢిల్లీ, సెప్టెంబర్5 ( వెలుతురు):** వస్తు సేవల పన్ను జీఎస్టీ రేట్ల తగ్గింపుతో ప్రభుత్వం రూ.3,700 కోట్ల ఆదాయం కోల్పోయే అవకాశం ఉందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్‌బీఐ తాజా నివేదికలో తెలిపింది. జీఎస్టీ రేట్ల సవరణల వార్షిక ప్రభావాన్ని ప్రభుత్వం రూ.48 వేల కోట్లుగా అంచనా వేసినట్లు- రిపోర్ట్‌లో పేర్కొంది. వినియోగం, వృద్ధి పెరగడంతో నష్టం రూ.3,700 కోట్లకు పరిమితమవుతుందని, ఇది ఆర్థిక లోటుపై ఎటువంటి ప్రభావం చూపదని తెలిపింది. ఈనెల 3న జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల విధానం తీసుకొచ్చారు. జీఎస్టీలో 12, 28 శాతం విభాగాలు తొలగించారు. విలాస వస్తువులపై 40 శాతం పన్ను విధించాలని నిర్ణయించారు. జీఎస్టీ రేట్ల సవరణలతో బ్యాంకింగ్ రంగానికి వ్యయం తగ్గి, సానుకూల ప్రభావం ఉంటుందని రిపోర్ట్ పేర్కొంది. సవరణకు ముందు జీఎస్టీ రేట్లు- ఐదు శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంగా ఉండేవి. దాదాపు 295 వస్తువుల జీఎస్టీ రేట్లు- 12 శాతం నుండి 5 శాతం లేదా సున్నాకు తగ్గడంతో ఆ విభాగంలో రి-టైల్ ద్రవ్యోల్బణం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 25-30 బేసిస్ పాయింట్లు- తగ్గొచ్చని రిపోర్ట్ అంచనా. మొత్తం మీద రిటైల్ ద్రవ్యోల్బణం 2026-27 నాటికి 65-75 బేసిస్ పాయింట్లు- క్షీణించవచ్చని పేర్కొంది.

# ఉల్లికి 3వేల మద్దతు ధర చెల్లించాలి

## - రైతు సంఘం

**కర్నూలు,సెప్టెంబర్5( వెలుతురు):** ఖరీఫ్‌లో కర్నూలు జిల్లాలో ఉల్లి సాధారణ సాగు 43,817 ఎకరాలు కాగా, ఈ ఏడాది 26,696 ఎకరాల్లో సాగైంది. ఎకరం విస్తీర్ణంలో ఉల్లి సాగుకు రూ.1.50 లక్షల పెట్టుబడి అవుతోంది. గతేడాది ఆగస్టులో 17,102 క్వింటాళ్ల ఉల్లి కర్నూలు మార్కెట్‌కు రాగా, ఈ ఏడాది ఆగస్టులో 40,785 క్వింటాళ్ల పంట వచ్చింది. గతేడాది గరిష్టంగా క్వింటాలుకు రూ.3,989 రాగా, ఈ ఏడాది రూ.1,599 మాత్రమే లభించింది. గతేడాది కనిష్టంగా క్వింటాలుకు రూ.679 రాగా, ఈ ఏడాది రూ.501కు పడిపోయింది. మూడు ఎకరాల్లో ఉల్లి సాగు చేసిన రైతుకు రూ.4.50 లక్షలు పెట్టుబడి ఖర్చు అయింది. ఎకరాకు 70 క్వింటాళ్ల చొప్పున 210 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ప్రభుత్వం రూ.1,200తో కొంటుందని ప్రకటించక ముందు క్వింటాలు రూ.550 చొప్పున అమ్మేశారు. మొత్తంగా రూ.1,15,500 మాత్రమే వచ్చింది. రూ.3 లక్షలకుపైగా నష్టం వచ్చింది. అయితే ఉల్లి రైతులను ఆదుకునేందుకు క్వింటాలుకు రూ.3 వేలు మద్దతు ధర ఇవ్వాలని ఎపి రైతు సంఘం కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. గతంలో ఇస్తామన్న బోనస్ ఇవ్వకుండా టిడిపి కూటమి ప్రభుత్వం మోసగించిందన్నారు. క్వింటాలుకు రూ.1,200 ధర ఇచ్చినట్లు-సంకలు గుద్దుకుంటోందని, క్వింటాలుకు రూ.2 వేల ఇచ్చినా గిట్టుబాటు కాదని గుర్తు చేశారు.

# చివరి నిజాం కుబేరుడు ఎలా అయ్యాడు??




Part -4.....

### రజాకార్ల అరాచకాలు..

### ఖాశింరజ్వి MIM కు రెండవ అధ్యక్షుడు.

MIM (మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్) అనే ముస్లిం రాజకీయపార్టీ యొక్క పారామిలిటరీ విభాగమే రజాకార్ల వ్యవస్థ.. హైదరాబాద్ ముస్లిం దేశం కావాలి లేదా పాకిస్తాన్‌లో విలీనం కావాలన్నదే MIM పార్టీ ముఖ్య లక్ష్యం.. 88 శాతం హిందువులు ఉన్న సంస్థానంలో అది కుదరదు. అందుకే హిందువులను భయభ్రాంతులను చెయ్యాలి.అధిక పన్నులు విధించాలి. బలవంతపు మతమార్పిడిలు చెయ్యాలి. వినకపోతే కొట్టాలి, చంపాలి, మహిళలపై అత్యాచారాలు చెయ్యాలి.. దానికోసమే రెండు లక్షలమందిని నియమించారు. ఇది నిజాం ప్రైవేట్ సైన్యం. దాని నాయకుడే ఖాశింరజ్వి.. ఖాసీంరజ్వీ నాయకత్వంలోని రజాకార్లు హైదరాబాద్ సంస్థానంలోని ప్రతీ గ్రామంలో మారణకాండ సృష్టించారు..పన్నులు చెల్లించని వారిని చిత్ర హింసలు పెట్టారు.. ఎదురుతిరిగిన వారిని నరికి చంపేవారు.. భర్తల ముందు భార్యలపై అత్యాచారం చేసేవారు అన్నల ముందు చెల్లెళ్లపై అత్యాచారం చేసేవారు. మగవాళ్ల ఆచూకి చెప్పకపోతే పిల్లలను గాల్లోకి ఎగురేసి కత్తికి గుచ్చి చంపేవారు. రజాకార్లు గుర్రాలపై పోతుంటే, తలుపు సందుల్లోంచి చూసేవాళ్లు ప్రజలు.. రోడ్డు మీద కనిపిస్తే ఎముకలు విరిగేలా కొట్టేవారు.. ప్రజలపై ఏడుగురు నిజాం రాజులు విధించిన పన్నులు అక్రమంగా ఉండేవి. ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసి నిజాం రాజులు మాత్రం ప్రపంచంలోనే అత్యంత ధనవంతులుగా చరిత్రలో నిలిచారు. సుఖాలను అనుభవించారు.. పేదలు మాత్రం కరువుకాటకాలతో, ఆకలితో అలమటించారు.. ప్రజాధనంతో నిజాం రాజులు విలాసవంతమైన భవనాలు కట్టారు. చివరి నిజాం ప్రపంచంలో అత్యధిక ధనవంతులలో ఒకడు అని మనం చదువుకున్నాంకదా.. చివరి నిజాం మరియు అంతకు ముందు పరిపాలించిన ఆరుగురు నిజాంలూ ప్రజలను హింసపెట్టి, దోపిడీ చేసిన సొమ్ముతోనే మీర్ ఉస్మాన్ అలీఖాన్ ప్రపంచ కుబేరుల జాబితాలో చోటు సంపాదించాడు. గుర్రాలను మేపి, అమ్ముకోవటానికి భారత్ కు బతకటానికి వచ్చిన నిజాంలు ఆ విధంగా అత్యంత ధనికులయ్యారు..



# ఖేల్ ఇండియా పోటీలు నిర్వహించాలి: వాకాటి శ్రీహరి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్5( వెలుతురు):** తెలంగాణలో 'ఖేలో ఇండియా గేమ్స్' నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయను కోరినట్లు- మంత్రి వాకాటి శ్రీహరి తెలిపారు. గతంలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహించాలని కోరినట్లు- చెప్పారు. తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్స్‌కి ఆర్థికంగా సహాయం చేయాలని, క్రీడా ప్రాంగణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలతోపాటు- ఆర్థిక సహకారం కూడా అందించాలని కేంద్ర మంత్రిని కోరినట్లు- పేర్కొన్నారు. త్వరలో మూడు రోజుల పాటు- తెలంగాణలో పర్యటిస్తామని కేంద్ర మంత్రి చెప్పినట్లు- మంత్రి వాకాటి తెలిపారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com